



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 33 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : చిత్తూరు | ఆదివారం 15 ఫిబ్రవరి 2026 | వెల : 5/-రూ ॥
VOLUME :1 ISSUE : 33 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : CHITTOOR | SUN 15 FEBRUARY 2026 | PRICE : 5/- RS
Simultaneously Published form Chittoor,Srikakulam,Ongole,Visakhapatnam,Kakinada,West Godavari,Bapatla,Narasarao Peta, Ongole, SPSR Nellore, Tirupati, YSR Kadapa,Circulated by : manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur,Kurnool,Anantapur

## ఉండవల్లిలో ‘ఇల్లే వేదిక‘..

### నేతలతో కలిసి భోజనం చేసిన నారా లోకేశ్...



- ఉండవల్లిలో ప్రజాప్రతినిధులతో మంత్రి లోకేశ్ సమావేశం
- గుంటూరు, విజయవాడ నేతలతో ఆత్మీయ కలయిక కార్యక్రమం
- సమస్యల పరిష్కారంపై నేతలకు నివేదిక అందజేత
- హాజరైన మహిళలకు మంగళగిరి చేనేత చీరల బహూకరణ

పెన్ పవర్ డెస్క్:రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ ప్రజాప్రతినిధులతో నిర్వహిస్తున్న ‘ఆత్మీయ కలయిక – ఇల్లే వేదిక‘ కార్యక్రమం కొనసాగుతోంది. ఇందులో భాగంగా శనివారం మధ్యాహ్నం ఉండవల్లిలోని తన నివాసంలో గుంటూరు, విజయవాడ పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వారి కుటుంబ సభ్యులతో

- మిగతా 2లో...

## ఏపీ బడ్జెట్ ₹3,32,205 కోట్లు

### అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్



2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను ఏపీ శాసనసభలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. రూ. 3,32,205 కోట్లతో బడ్జెట్ ను ప్రవేశపెడుతున్నట్టు ఆర్థిక మంత్రి తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిని, ప్రజా సంక్షేమాన్ని జోడెద్దుల బండిలా పరుగులు పెట్టించాలనే సంకల్పంతో ఈ బడ్జెట్ ను రూపొందించామని చెప్పారు.

- రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం లక్ష్యంతో బడ్జెట్ రూపొందించామన్న పయ్యావుల
- రెవెన్యూ వ్యయం రూ.2,56,143 కోట్లు
- అమరావతి నిర్మాణానికి రూ. 6 వేల కోట్లు
- విశాఖ ఆర్థిక ప్రాంతానికి రూ 28 వేల కోట్లు
- రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్ కు రూ. 30 వేల కోట్లు



2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర బడ్జెట్ ను ఏపీ శాసనసభలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వర్ణాంధ్ర 2047కు అనుగుణంగా బడ్జెట్ ను రూపొందించామని తెలిపారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తమ విధానమని చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణం ఉందని తెలిపారు. రాష్ట్రాన్ని విధ్వంసం నుంచి వికాసం వైపుకు తీసుకెళుతున్నామని పయ్యావుల చెప్పారు. రాయలసీమ రైతుల కలలను ఈ బడ్జెట్ సాకారం చేస్తుందని అన్నారు. శ్రీకాకుళం జిల్లా యువతకు గుండె నిబ్బరాన్ని ఇస్తుందని చెప్పారు. తొమ్మిది జిల్లాలతో అమరావతి ఆర్థిక ప్రాంతాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు.



### శాఖల వారీగా కేటాయింపులు

| | |
|---|---|
| పాఠశాల విద్యాశాఖ | రూ.32,308 కోట్లు |
| పంచాయతీరాజ్ | రూ.22,942 కోట్లు |
| వ్యవసాయం,అనుబంధ రంగాలు | రూ.13,598 కోట్లు |
| అన్నదాత సుఖీభవ | రూ.6,660 కోట్లు |
| పోలవరం | రూ.6,105 కోట్లు |
| హోంశాఖ | రూ.9,165 కోట్లు |
| మున్సిపల్ శాఖ | రూ.14,539 కోట్లు |
| అమరావతి | రూ.6 వేల కోట్లు |
| విద్యుత్ రంగం | రూ.13,934 కోట్లు |
| రోడ్లు,పోర్టు, ఎయిర్‌పోర్టులు | రూ.13,546 కోట్లు |
| పరిశ్రమలు | రూ.3,161 కోట్లు |
| సర్దుబాటు నిధి | రూ.1,500 కోట్లు |
| వీబీ జీరామ్ జీ | రూ.8365 కోట్లు |
| గృహ నిర్మాణం | రూ.5,451 కోట్లు |
| ఎన్టీఆర్ వైద్య సేవ | రూ.4,000 కోట్లు |
| జల్ జీవన్ | రూ.4,000 కోట్లు |
| స్వచ్ఛ భారత్ మిషన్ | రూ.1,037 కోట్లు |
| విశాఖ ఆర్థిక ప్రాంతం | రూ.28,000 కోట్లు |
| రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్ | రూ.30,000 కోట్లు |

### ప్రతి జిల్లాకు ప్రత్యేక సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్

| | |
|---|---|
| జలవనరుల శాఖ | రూ.18,224 కోట్లు |
| హాస్టళ్లు,గురుకులాలు | రూ.300 కోట్లు |
| స్కాలర్ షిప్పు | రూ.3,836 కోట్లు |
| మధ్యాహ్న భోజనపథకం | రూ.2,161 కోట్లు |
| ఎన్టీఆర్ భరోసా | రూ.27,719 కోట్లు |




## బంగ్లాదేశ్ ప్రయోజనాలకే తొలి ప్రాధాన్యం

- విజయం అనంతరం తొలి ప్రసంగం చేసిన తారిఖ్ రెహ్మాన్
- బంగ్లాదేశ్ ప్రజలకే ఈ విజయం చెందుతుందన్న బీఎన్‌పీ అధినేత
- హక్కులకు అసలైన అర్థాన్ని తిరిగి సంపాదించుకుందామన్న తారిఖ్ రెహ్మాన్

పెన్ పవర్ డెస్క్:బంగ్లాదేశ్ ప్రయోజనాలకే తొలి ప్రాధా న్యం ఇస్తామని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) ఛైర్మన్ తారిఖ్ రెహ్మాన్ పేర్కొన్నారు.

- మిగతా 2లో...



## నరవణే పుస్తకం ఎఫెక్ట్... కీలక నిర్ణయం దిశగా కేంద్రం

- పుస్తకాల విషయంలో కొత్త నిబంధనపై కేంద్రం చర్చ
- 20 ఏళ్ల కూలింగ్ ఆఫ్ పీరియడ్ నిబంధన తేవాలని భావిస్తున్న కేంద్రం
- రిటైర్ అయ్యాక 20 ఏళ్ళ వరకు సున్నిత అంశాలపై పుస్తకాలు రాయకూడదనే నిబంధన

పెన్ పవర్ డెస్క్:మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవణె రచించిన ‘ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ‘ పుస్తకం వివాదం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక

- మిగతా 2లో...



## ఆ ముగ్గురి పేర్లు పదిసార్లు చదివారు... అంతకుమించి బడ్జెట్‌లో ఏముంది?

- కూటమి బడ్జెట్‌లో నాయకుల పేర్లు తప్ప కేటాయింపులు లేవన్న బొత్స
- మహిళలకు సున్నా వడ్డీ పథకాన్ని రద్దు చేసి మోసం చేశారని విమర్శ
- ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించి నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపణ
- రాష్ట్ర అప్పుల లెక్కలు పూర్తిగా తప్పుల తడకగా ఉన్నాయని వ్యాఖ్య
- ఈ బడ్జెట్ ప్రజల ధైర్యాన్ని, స్థైర్యాన్ని దెబ్బతీసిందని తీవ్ర విమర్శ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై శాసనమండలి మీడియా పాయింట్ వద్ద ప్రతిపక్ష నేత, వైసీపీ సీనియర్ నాయకుడు బొత్స సత్యనారాయణ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆత్మస్తుతి... పరనింద అన్నట్టు

- మిగతా 2లో...



## ఏపీ లిక్కర్ స్కామ్ లో మరో కేసు నమోదు చేసిన సీఐడీ

- డిపోల నుంచి మద్యం దుకాణాలకు సరఫరా చేసే టెండర్లలో అక్రమాలు
- రూ. 200 కోట్ల నుంచి రూ. 400 కోట్ల వరకు అక్రమాలు జరిగినట్టు సమాచారం
- విచారణ బాధ్యతలు సిట్ చీఫ్ రాజశేఖర్ బాబుకు అప్పగింత

పెన్ పవర్ డెస్క్:ఏపీ రాజకీయాలను కుదిపేస్తున్న లిక్కర్ స్కామ్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో

- మిగతా 2లో...

## ఫార్ములా ఈ కార్ రేస్‌లో కీలక పరిణామం..

### అరవింద్ కుమార్ ప్రాసిక్యూషన్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్



పెన్ పవర్ డెస్క్: ఫార్ములా ఈ కార్ రేస్‌లో కీలక పరిణామం జరిగింది. ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ ప్రాసిక్యూషన్‌కు కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చింది. ప్రాసిక్యూషన్‌కు అనుమతిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ప్రాసిక్యూషన్ విషయంపై రాష్ట్రానికి కేంద్రం సమాచారం ఇచ్చింది. ఫార్ములా ఈ కార్ రేసుపై ఇప్పటికే ఏసీబీ విచారణ జరుగుతున్న సంగతి తెలిసిందే. మరోవైపు ఇప్పటికే కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు కూడా గవర్నర్ అనుమతి ఇచ్చారు.

- మిగతా 2లో...

## మున్సిపల్ పోరులో ‘హస్తం’ జోరు

### ప్రజల నమ్మకానికి నిదర్శనమన్న రాహుల్, ఖర్గే!




పెన్ పవర్ డెస్క్:: మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించడం పట్ల పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉంచిన నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ మేరకు ఇవాళ రాహుల్ ఎక్స్ వేదికగా తెలంగాణ కాంగ్రెస్ కార్యకర్తలకు అభినందనలు తెలిపారు.

- మిగతా 2లో...



## ఇమ్రాన్ ఖాన్ కంటిచూపు కోల్పోయే ప్రమాదం...

### సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

- ఇమ్రాన్ ఖాన్ జైలు జీవితంపై అమికస్ క్యూరీ సంచలన నివేదిక
- ప్రభుత్వ నిర్లక్ష్యంతో కంటిచూపు కోల్పోతున్నారని వెల్లడి
- కుడి కంటి చూపు 15 శాతానికి పడిపోయిందని నివేదికలో స్పష్టీకరణ
- వ్యక్తిగత వైద్యులతో చికిత్సకు అనుమతించాలని సుప్రీంకోర్టు ఆదేశం
- వైద్య కారణాలతో బెయిల్ కోసం ఇస్లామాబాద్ హైకోర్టులో పిటిషన్

పెన్ పవర్ డెస్క్:పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ జైల్లో తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారని, ఆయన తన కంటిచూపును కోల్పోయే ప్రమాదంలో ఉన్నారని వెల్లడైంది. ఇమ్రాన్ జైలు పరిస్థితులపై

- మిగతా 2లో...

## అప్పు ఎంత ఉందో చెప్పలేదు: బడ్జెట్ పై బుగ్గన విమర్శలు

- బడ్జెట్ స్పీచ్ లో అన్నీ అబద్ధాలే చెప్పారన్న బుగ్గన
- గత బడ్జెట్ బుక్ ను మళ్లీ చదివినట్టు ఉందని వ్యాఖ్య
- వైసీపీ హయాంలో 9 శాతం వృద్ధి సాధించామని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:ఏపీ శాసనసభలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ పై వైసీపీ నేత, రాష్ట్ర మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ స్పీచ్ లో అన్నీ అబద్ధాలే చెప్పారని

- మిగతా 2లో...

## ఏపీ బడ్జెట్‌పై మాజీ ఆర్థిక మంత్రి యనమల ఏమన్నారంటే...!

- ఏపీ బడ్జెట్ 2026-27పై యనమల రామకృష్ణుడు కామెంట్స్
- ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే బడ్జెట్ అని కితాబు
- ఆర్థిక క్రమశిక్షణ, రుణ నియంత్రణకు ప్రాధాన్యం
- పరిశ్రమలు, పెట్టుబడులకు పెద్దపీట వేయడంపై హర్షం
- సామాజిక న్యాయం దిశగా బడ్జెట్ రూపకల్పన జరిగిందని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ 2026-27 వార్షిక బడ్జెట్‌పై టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు ప్రశంసలు కురిపించారు. ఇది ప్రజల ఆశలను, ఆకాంక్షలను నెరవేర్చే బడ్జెట్ అని అభివర్ణించారు. ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ, దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని బడ్జెట్‌ను రూపొందించారని అభినందించారు. ఈ సందర్భంగా యనమల స్పందిస్తూ... “బడ్జెట్‌లో

- మిగతా 2లో...



## ఎడిటర్ వ్యూ

# తెలుగునేలపై శైవమత వ్యాప్తి

చారిత్రక యుగమున శాతవాహన, చాళుక్య, రాష్ట్రకూట, కాకతీయ, అనంతర కాలమున హైందవ సంస్కృతీ సభ్యతలకు ఆలవాలమైన తెలుగు నేలలో వివిధ రాజన్యుల ఏలుబడులలో శైవమతం పరిడవిల్లింది. క్రీ.పూ.2వ శతాబ్ది నాటికే తెలుగు నేలలో శైవారాధన ఉంది. గాథా సప్తశతిలో గౌరీ, పశుపతి స్తోత్రముంది. 1వ శతాబ్దంలో శైవంలో అత్యంత ప్రాచీనమైన పాశుపత శైవాన్ని లకులీస శివాచార్యుడు స్థాపించారు. చేతికందుతున్న చరిత్ర ఆధారంగా శ్రీముకుడు కాణ్వ రాజైన సుశర్మను వధించి, మగధను ఆక్రమించి, శాతవాహన రాజ్యాన్ని స్థాపించాడని, వివిధ చరిత్రకారుల అభిప్రాయాన్ని అనుసరించి, క్రీ.పూ.1వ శతాబ్దిగా స్పష్టమవుతున్నది. శ్రీముకుడు జైన మతాన్ని స్వీకరించి, అనేక ఆలయాలను నిర్మించాడు. శాతవాహన 17వ రాజైన హాల చక్రవర్తి, సింహళ రాకుమారి లీలావతిని సప్త గోదావరీ తీరస్థ భీమేశ్వరాలయం, నేటి జగిత్యాల జిల్లాలోని వేంపెల్లి వెంకటరావుపేటలో వివాహ మాడినట్టు నాటి భీమేశ్వరాలయం ఉన్నట్లు నిరూపితమైంది. బౌద్ధమతంలోనూ నాగదేవత అరాధన ఉంది. స్థూపాలను పెనవేసుకున్న నాగ సర్పాల చిత్రాలు ప్రధానంగా ధూళికట్ట స్థూపంపై ఐదుతలల నాగ ముచిలింద శిల్పాన్ని చూడవచ్చు. ఇక్ష్వాకు (క్రీ.శ.253, 277) రాజైన ఎహువల శాంతమూలుని సేనానియైన ఎలిశ్రీ ఏలేశ్వరం నిర్మించి, సర్వదేవాలయమనే శివాలయాన్ని నిర్మించాడు. ఆయన కాలంలో విజయపురిలో కార్తికేయ, పుష్పభద్ర స్వామి, నోడిగిరీశ్వర, దేవీ ఆలయాలు నిర్మితాలై నాయి. ఇక్ష్వాకుల కాలంలో మాతృ దేవతారాధన కూడా ఉండేది. నాగార్జున కొండలో హారీతి ఆలయం నిర్మించ బడింది. ఆలయంలో సప్తమాతృకల వద్ద గాజులను సమర్పించే వారని శాసనాధారం. వీరికాలంలో స్కంద గణపతి, యక్షుడు, హారీతి దేవత లను పూజించేవారు. అనంతర వాకాట రాజులలో అధికులు శైవులు. మొదటి రుద్ర సేనుడు మహా భైరవుని భక్తుడు కాగా, మొదటి పృధ్వీసేనుడు మహేశ్వర భక్తుడు. క్రీ.శ.358నుండి 569వరకు 210 ఏళ్ళు తెలంగాణను, ఉత్తరాంధ్రను పాలించిన విష్ణుకుండినులు నేటి మహబూబ్ నగర్ జిల్లాలోని అమ్రాబాద్ (అమల పురం), నల్గొండ జిల్లాలోని వలిగొండ మండలం లోని ఇంద్రపాల నగరం. కొంతకాలం బెజవాడను రాజధానిని చేసుకున్నారు. వీరు బ్రాహ్మణ మతావ లంబులు, శివభక్తులు. రెండవ మాధవవర్మ (క్రీ.శ.440-495) 100కుపైగా యుద్ధాలు చేసి, విజయాలు సాధించి, ఒక్కొక్క విజయానికి గుర్తుగా కీసర గుట్టపైన ఒక లింగ ప్రతిష్ఠ చేశాడు. విజయం సాధించిన చోటల్లా రామలింగేశ్వర ఆలయం కట్టించాడు. శ్రీశైలం మల్లికార్జునునికి చంద్రగుప్తుడు అనే రాజు బంధువైన చంద్రవతి ప్రతి ష్ఠించినదని చెపుతున్న గుప్త మహేశ్వర ఆలయ శిథిలాలు, నేటికీ శ్రీశైల ఉత్తర ద్వార క్షేత్రమైన ఉమా మహేశ్వరానికి ఉత్తరాన ప్రతాప రుద్ర కోటకింద వాయవ్య మూలన రోడుకు దక్షిణాన ఉన్నాయి. శ్రీశైల మల్లికార్జునుడు విష్ణుకుండినుల కాలంలోనే బహుళ ప్రచారం పొందాడు. గోవింద వర్మ అనేక దేవాలయాలు కట్టించాడు. 2వ మాధవ వర్మ అనేక రామ లింగేశ్వరాలయాలు కట్టించాడు. గుంటూరు జిల్లా లోని సత్తెనపల్లి తాలూకా వేల్పూరులో, ఈ ఊరులో, కీసరగుట్టలో రామలింగే శ్వరాలయాలు నేటికీ దర్శనీయ స్థలాలే. తూర్పు చాళుక్య 2వ విజయాదిత్యుడు 108 విజయాలకు గుర్తుగా 108 భీమేశ్వరాలయాలు నిర్మించాడు. జైన మతం విష్ణుకుండినుల కాలంలోనే దాదాపు కనుమరుగు కాగా, జైన ఆలయాలు శివాలయాలైనాయి. అలంపురం విష్ణుకుండినుల కన్నా ముందువారైన ఇక్ష్వాకుల నుంచే మనుగడలో ఉండేదని శాసనాధా రంగా ఉంది. వేములవాడ చాళుక్యులు, వేములవాడలో నిర్మించిన రాజరాజేశ్వరాలయం తెలంగాణ లోని ప్రముఖ శివాలయం. బద్దెగ (క్రీ.శ.850-895) వేములవాడలో బద్దిగేశ్వర (భీమేశ్వర) ఆలయాన్ని నిర్మించాడు. క్రీ.శ.7వ శతాబ్ది శాసనంలో శివమండల దీక్ష ప్రసక్తి ఉంది. శ్రీశైలం, అలంపురం, బెజ వాడ, పిఠాపురం నాటి శక్తి పూజా కేంద్రాలు. బసవేశ్వరుడు (క్రీ.1100-70) వీర శైవోద్యమాన్ని ప్రారంభించాడు. అనంతరం మల్లికార్జున పండితుడు శైవాన్ని ప్రచారం చేశాడు. చాళుక్య భీముడు ద్రాక్షారామంలో భీమేశ్వరాలయం నిర్మించాడు. భీమవరం, పాలకొల్లు, అమరావతి ఆలయాలు చాళుక్య నిర్మాణాలే. యుద్ధ మల్లుడు బెజవాడలో కుమారస్వామి, 2వ విక్రమాదిత్యుని భార్య మహాదేవి, పట్టడకల్ లో శైవాలయాన్ని నిర్మించారు. రాష్ట్రకూటుల కాలంలో ఎల్లోరా గుహలు మలుచ బడ్డాయి. కైలాసనాథ ఏక శిలాలయం మొదటి కృష్ణుని అద్భుత సృష్టి. కాలాముఖి, కాపాలిక తెగలు ప్రచారం లోకి వచ్చాయి. కాకతీయులు కాకతి మాతృదేవతారాధకులుగా అభిప్రాయాలున్నాయి. గ్రామదేవత యైన ఏకవీర ఆరాధన నాడు బహుళ ప్రచారంలో ఉంది. వీరికాలంలో జైన బౌద్ధ, వీరశైవుల మధ్య ఘర్షణలు తారాస్థాయికి చేరాయి. ఇందుకు భిన్నంగానే తిక్కన హరిహర తత్వాన్ని బోధించాడు. కాళేశ్వరంలో శివలింగ ప్రతిష్ఠ చేసింది 2వ ప్రోలరాజు గురువైన రామేశ్వర పండితుడు. కాకతీయ పరిపాలనలో ధర్మపురి, అనుమకొండ, ఐనవోలు, పానగల్లు, నందికంది, శనిగరం, పుష్పగిరి, అమరావతి, సామర్లకోట, భీమ వరం, పాలకొల్లు, ద్రాక్షారామం గొప్ప శైవక్షేత్రాలు. ఏకామ్రనాథుని ప్రతాపరుద్ర చరిత్రలో కాకతీయుల కాలంలో 5500 శైవాలయాలు, 1300 వైష్ణవాల యాలు, 2400 మల్లారదేవుని గుళ్ళ...భైరవ, దుర్గ గణపతి దేవుళ్ళవి కలిపి 4400 గుడులు ఉండేవని స్పష్టమవు తున్నది. వెలమరాజుల కాలంలో కాళిక, దుర్గ, చండి, భద్రకాళి, మహిశాసుర మర్ధిని, కట్టమైసమ్మ, ముత్యాలమ్మ, మారెమ్మ, ఏకవీర దేవతల ఆరాధన ఉన్నట్లు తెలుస్తున్నది.

# ఉండవల్లిలో 'ఇల్లే వేదిక'..

- మొదటి పేజీ తరువాయి

ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన నేతలతో కలిసి ఆయన భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ స్పందిస్తూ... అందరూ కలిసి ఒకేచోట భోజనం చేస్తూ, మాట్లాడుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రజాప్రతినిధులు తన దృష్టికి తీసుకొచ్చిన వివిధ సమస్యలపై ఒక నివేదికను వారికి అందించినట్లు వివరించారు. వారు ఇచ్చిన విజ్ఞప్తులలో ఎన్ని పరిష్కరించబడ్డాయి, ఇంకా ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయో ఆ నివేదికలో స్పష్టంగా పేర్కొన్నట్లు చెప్పారు. ఈ ఆత్మీయ సమావేశానికి వచ్చిన మహిళలకు మంగళగిరి చేనేత చీరలను కానుకగా అందజేసినట్లు లోకేశ్ తెలిపారు.

గత కొన్ని రోజులుగా మంత్రి లోకేశ్ కూటమిలోని ప్రజాప్రతినిధులతో ఇలాంటి సుహృద్భావ సమావేశాలు నిర్వహిస్తుండటం ద్వారా పార్టీ శ్రేణులతో సంబంధాలను మరింత బలోపేతం చేసుకుంటున్నారని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

## ఏపీ లిక్కర్ స్కామ్ లో మరో కేసు నమోదు చేసిన సీఐడీ

- మొదటి పేజీ తరువాయి

సీఐడీ అధికారులు మరో కేసు నమోదు చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఏపీఎస్బీసీఐ డిపోల నుంచి ప్రభుత్వ మద్యం దుకాణాలకు సరఫరా చేసే రవాణా టెండర్లలో అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలపై తాజా కేసు నమోదయింది. ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లేలా వ్యవహరించారని కేసు నమోదు చేశారు. రవాణా టెండర్లలో రూ. 200 కోట్ల నుంచి రూ. 400 కోట్ల వరకు అక్రమాలను పాల్పడినట్టు సమాచారం. ఈ కేసు విచారణ బాధ్యతలను సిట్ చీఫ్ ఎస్పీ రాజశేఖర్ బాబుకు అప్పగించారు.

మరోవైపు, లిక్కర్ స్కామ్ లో ప్రధాన సూత్రధారిగా భావిస్తున్న రాజ్ కేసిరెడ్డి బెయిల్ పిటిషన్ ను ఇటీవల సుప్రీంకోర్టు తిరస్కరించిన సంగతి తెలిసిందే. ఈ కుంభకోణంలో రాజకీయ నాయకులు, అధికారుల ప్రమేయంపై కూడా సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఈ స్కామ్ లో రూ. 3,500 కోట్లకు పైగా అక్రమ లావాదేవీలు జరిగినట్టు సిట్ అధికారులు అంచనా వేశారు. ఈ కేసును ఈడీ కూడా దర్యాప్తు చేస్తోంది. పలువురు వ్యక్తులకు ఇప్పటికే నోటీసులు జారీ అయ్యాయి. ఈ కేసులో ఇప్పటి వరకు 12 మందిని అరెస్ట్ చేశారు. మరో 9 మంది విదేశాల్లో తలదాచుకున్నట్టు సిట్ అధికారులు తెలిపారు.

## ఆ ముగ్గురి పేర్లు పదిసార్లు చదివారు... అంతకుమించి బడ్జెట్‌లో ఏముంది?

- మొదటి పేజీ తరువాయి

బడ్జెట్ ప్రసంగం సాగిందని విమర్శించారు. ఇది అంకెల గారడీతో కూడిన పసలేని బడ్జెట్ అని, ఇందులో చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ పేర్లను పదిసార్లు ప్రస్తావించడం తప్ప ప్రజలకు మేలు చేసే అంశాలు ఏవీ లేవని ఆయన దుయ్యబట్టారు. ఈ బడ్జెట్ ప్రజల్లో ఉన్న కొద్దిపాటి ధైర్యాన్ని, స్థైర్యాన్ని కూడా దెబ్బతీసిందని, ఇది మోసపూరిత పత్రమని ఆయన అభివర్ణించారు. బడ్జెట్‌పై జరిగిన చర్చలో బొత్స మాట్లాడుతూ, ప్రతి రంగంలోనూ ప్రభుత్వం ప్రజలను వంచిస్తోందని ఆరోపించారు.

మహిళా సాధికారతపై ప్రభుత్వం చేస్తున్న ప్రచారాన్ని బొత్స తీవ్రంగా తప్పుపట్టారు. ప్రతి ఇంట్లో ఒక మహిళను పారిశ్రామికవేత్తగా తయారు చేస్తామనడం హాస్యాస్పదంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. "గతంలో డ్వాక్రా సంఘాలను బలోపేతం చేసి, వారిలో పారిశ్రామిక స్ఫూర్తిని నింపడానికి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పావలా వడ్డీ పథకాన్ని తెచ్చారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు సున్నా వడ్డీని అమలు చేశాయి. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఒక్కరోజు కూడా ఆలస్యం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకే సున్నా వడ్డీ డబ్బులు జమ అయ్యేవి. కానీ ఈ ప్రభుత్వం వచ్చి 19 నెలలైనా ఆ సున్నా వడ్డీ పథకం ఏమైందో తెలియదు. బడ్జెట్‌లో దానికి కేటాయింపులు లేవు. ఎలాంటి ఆర్థిక చేయూత లేకుండా మహిళలను పారిశ్రామికవేత్తలుగా ఎలా మారుస్తారో చంద్రబాబు చెప్పాలి. ఇది మహిళలను మోసం చేయడం కాదా?" అని బొత్స ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు.

గ్రామీణాభివృద్ధి, ఉపాధి హామీ పథకం (వీ=జు+రా) నిధుల కేటాయింపులోనూ ప్రభుత్వం కోత పెట్టిందని బొత్స ఆరోపించారు. "గతంలో ఉపాధి హామీ పథకం కింద 100 శాతం నిధులను కేంద్రమే భరించేది. ఇప్పుడు కేంద్రం నిబంధనలు మార్చి మెటీరియల్, లేబర్ కాంపోనెంట్లలో 40 శాతం వాటాను రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని చెప్పింది. గత ప్రభుత్వాల హయాంలో ఏటా సగటున రూ. 5,000 కోట్లు ఈ పథకం కింద ఖర్చు చేసేవారు. ప్రస్తుత నిబంధనల ప్రకారం రాష్ట్రం కనీసం రూ. 2,000 కోట్లు కేటాయించాలి. కానీ బడ్జెట్‌లో కేవలం రూ. 500 కోట్లు మాత్రమే చూపించారు. మిగిలిన బ్యాలెన్స్ సంగతేంటి? అంటే ఈ పథకాన్ని కూడా నీరుగార్చబోతున్నారా?" అని ఆయన నిలదీశారు.

రాష్ట్ర అప్పుల విషయంలోనూ ప్రభుత్వం వాస్తవాలను వక్రీకరిస్తోందని బొత్స ఆరోపించారు. రాష్ట్ర విభజన నుంచి వారసత్వంగా రూ. 9.46 లక్షల కోట్ల అప్పులు వచ్చాయని చెప్పడం సత్యదూరమని అన్నారు. "మా ఐదేళ్ల పాలనలో కార్పొరేషన్లతో కలిపి మేం చేసిన అప్పు కేవలం రూ. 3 లక్షల కోట్లు మాత్రమే. అంతకుముందున్న టీడీపీ ప్రభుత్వం రూ. 2.30 లక్షల కోట్ల అప్పు చేసింది. వాస్తవాలు ఇలా ఉంటే, అప్పుల భారాన్ని మాపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారు" అని బొత్స వివరించారు. ఈ బడ్జెట్‌లో కేవలం ప్రగల్భాలు తప్ప, నిర్దిష్ట కేటాయింపులు, ప్రజలకు భరోసా ఇచ్చే అంశాలు ఏవీ లేవని విమర్శించారు.

## అప్పు ఎంత ఉందో చెప్పలేదు: బడ్జెట్ పై బుగ్గన విమర్శలు

- మొదటి పేజీ తరువాయి

విమర్శించారు. అసెంబ్లీలో అబద్ధాలు చెప్పడం పెద్ద నేరమని అన్నారు. ఈ బడ్జెట్ లో కొత్తదనం ఏమీ లేదని... గత బడ్జెట్ బుక్ ను మళ్లీ చదివినట్టే ఉందని చెప్పారు. రాష్ట్ర అప్పు ఎంత ఉందో చెప్పలేదని విమర్శించారు. తమ ప్రభుత్వ హయాంలో 9 శాతం వృద్ధి సాధించామని బుగ్గన చెప్పారు. లక్ష 35 వేల మంది యువతకు ఉపాధి కల్పించామని తెలిపారు. మొత్తం 10,032 విలేజ్ క్లినిక్ లను ఏర్పాటు చేశామని చెప్పారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం రూ. 3,700 కోట్లు ఖర్చు పెట్టామని తెలిపారు. 10,775 రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు.

## ఫార్ములా ఈ కార్ రేస్‌లో కీలక పరిణామం..

- మొదటి పేజీ తరువాయి

ఈ కేసులో రాజకీయ, అధికారులపై ప్రాసిక్యూషన్‌కు అనుమతి రావడంతో ఏసీబీ ఛార్జ్‌షీట్‌కు దాఖలు చేసేందుకు సిద్ధమైంది.

రేసు'లో హెచ్ఎమ్‌డీఏ భాగస్వామి కాకపోయినా, దాని ఖాతా నుంచి రూ.54.88 కోట్లు చెల్లించారు. ఆర్థికపరమైన అనుమతులు లేకుండానే కేటీఆర్ ఇందుకు ఒత్తిడి తెచ్చారని ఏసీబీ నివేదికలో వెల్లడించింది. ఎన్నికల కోడ్ అమలులో ఉండగా నిబంధనలను తుంగలో తొక్కి విదేశీ కంపెనీలకు ఫండ్స్ మంజూరు చేయడం మరో అభియోగం. నిబంధనలు పాటించకుండా పెద్ద మొత్తంలో నిధులు బదిలీ చేయడంతో హెచ్ఎండీఏ ఆదాయ పన్ను శాఖకు రూ.8 కోట్లకు పైగా జరిమానా చెల్లించాల్సి వచ్చింది. ఫార్ములా -ఈ కార్ రేసుకు సంబంధించి మూడేళ్లలో 600 కోట్ల రూపాయలు చెల్లించేలా ఒప్పందాలు జరిగినట్టు దర్యాప్తు సంస్థలు తేల్చాయి.

## బంగ్లాదేశ్ ప్రయోజనాలకే తొలి ప్రాధాన్యం

- మొదటి పేజీ తరువాయి

సార్వత్రిక ఎన్నికల్లో విజ యం సాధించిన అనంతరం ఆయన తొలి ప్రసంగం చేశారు. తమ విజయం బంగ్లాదేశ్ ప్రజలకే చెందుతుందని అన్నారు. ఇప్పుడు మనమంతా స్వేచ్ఛను పొందామని, హక్కులకు అసలైన అర్థాన్ని తిరిగి సంపాదించుకున్నామని ఆయన పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్యం కోసం పోరాడిన వారందరికీ ఈ విజయన్ని అంకితమిస్తున్నామని అన్నారు. బంగ్లాదేశ్ ప్రజల ప్రయోజనాలే దేశ విదేశాంగ విధానాన్ని నిర్ణయిస్తాయని అన్నారు. కాగా, భారత్, చైనా వంటి దేశాలతో సంబంధాలలో సమతుల్యత పాటిస్తామని తారిఖ్ రెహ్మాన్ గతంలో అన్నారు. రెండు దేశాల నిర్ణయాలు, ప్రయోజనాలపై ఆధారపడి భారత్‌తో తమ సంబంధాలు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు.

## ఏపీ బడ్జెట్‌పై మాజీ ఆర్థిక మంత్రి యనమల ఏమన్నారంటే...!

- మొదటి పేజీ తరువాయి

చేసిన కేటాయింపులతో ప్రజా ఆకాంక్షలు నెరవేరతాయని ఆశిస్తున్నాం. ముఖ్యంగా రుణాలను నియంత్రించేలా ఈ బడ్జెట్ ఉంది. రుణాల రీ-షెడ్యూల్, వడ్డీ తగ్గించడం వంటి చర్యల ద్వారా ఆర్థిక శాఖ రాష్ట్రాన్ని అప్పుల నుంచి బయటపడేస్తుందన్న నమ్మకం ఉంది" అని తెలిపారు. పరిశ్రమలు, పెట్టుబడులు, అభివృద్ధికి బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇవ్వడం మంచి పరిణామమని యనమల హర్షం వ్యక్తం చేశారు. అదే సమయంలో, సామాజిక న్యాయం దిశగా బడ్జెట్‌ను తీర్చిదిద్దడం అభినందనీయమని ఆయన వ్యాఖ్యానించారు. మొత్తం మీద ఈ బడ్జెట్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి బాటలు వేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# మున్సిపల్ పోరులో 'హస్తం' జోరు

- మొదటి పేజీ తరువాయి

స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రశంసనీయమైన విజయాన్ని అందించిన అంకితభావం కలిగిన క్షేత్రస్థాయి కార్యకర్తలకు నా కృతజ్ఞతలు. పీపుల్స్ తెలంగాణ నిర్మాణం దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. సామాజిక న్యాయమే లక్ష్యంగా కాంగ్రెస్ పయనిస్తుందని స్పష్టం చేశారు.

**ప్రజల నమ్మకానికి నిదర్శనం: మల్లికార్జున ఖర్గే**

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ప్రజల నమ్మకానికి నిదర్శనం అని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. పార్టీ గెలుపు కోసం క్షేత్రస్థాయిలో అహర్నిశలు శ్రమించిన కార్యకర్తలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ లో పోస్ట్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృ ద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలు నమ్మకం ఉంచారని, ఆ నమ్మకమే ఈ ఎన్నికల ఫలితాల్లో ప్రతిబింబించిందని ఖర్గే పేర్కొన్నారు.

## నరవణే పుస్తకం ఎఫెక్ట్... కీలక నిర్ణయం దిశగా కేంద్రం

- మొదటి పేజీ తరువాయి

నిర్ణయం తీసుకునే దిశగా ఆలోచన చేస్తోంది. మిలిటరీ అధికారులు, అత్యున్నత పదవుల్లోని వ్యక్తులకు సంబంధించిన పుస్తకాల విషయంలో కేంద్రం కొత్త నిబంధనలు తీసుకురావాలని భావిస్తోంది.ప్రస్తుతం పనిచేస్తున్న, పదవీ విరమణ చేసిన సాయుధ దళాల సిబ్బంది పుస్తకాలు రాయడానికి, ప్రచురించడానికి 20 సంవత్సరాల 'కూలింగ్ ఆఫ్ పీరియడ్' మార్గదర్శకాలను ప్రవేశపెట్టడాన్ని కేంద్రం పరిశీలిస్తోందని తెలుస్తోంది. ఆయా అధికారులు పదవుల నుంచి రిటైర్ అయిన తర్వాత ఇరవై సంవత్సరాల వరకు వారి పుస్తకాలు పబ్లిష్ కాకుండా తప్పనిసరిగా ఈ నిబంధనను అమలు చేయాలని కేంద్రం భావిస్తోందని తెలుస్తోంది.

ఇటీవల జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో ఈ విషయం చర్చించారని ఆంగ్ల మీడియాలో వార్తలు వచ్చాయి. సీనియర్ సైనిక అధికారులతో సహా ఉన్నత పదవులు నిర్వహించిన వారు సున్నితమైన అంశాలపై పుస్తకాలు రాయడానికి తప్పనిసరి కూలింగ్ ఆఫ్ పీరియడ్ నిబంధనను తీసుకురావాలని ఎక్కువ మంది మంత్రులు సమర్థించారని తెలుస్తోంది. అయితే ఇది కేబినెట్ అధికారిక అజెండాలో భాగం కాలేదని, సాధారణ చర్చగా సాగిందని పేర్కొన్నారు.

## ఇమ్రాన్ ఖాన్ కంటిచూపు కోల్పోయే ప్రమాదం...

- మొదటి పేజీ తరువాయి

సుప్రీంకోర్టుకు సమర్పించిన అమికస్ క్యూరీ (కోర్టుకు సహాయకుడు) నివేదిక ఈ షాకింగ్ విషయాలను బయటపెట్టింది. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఇమ్రాన్ ఆరోగ్యం క్షీణించిందని పాకిస్థాన్‌కు చెందిన ప్రముఖ పత్రిక 'ది ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్' తన సంపాదకీయంలో తీవ్రంగా విమర్శించింది.కోర్టు నియమించిన అమికస్ క్యూరీ సల్మాన్ సఫ్దార్, ప్రధాన న్యాయమూర్తి యహ్యా అఫ్రిది నేతృత్వంలోని ధర్మాసనానికి తన నివేదికను సమర్పించారు. గతేడాది అక్టోబర్ 2025 వరకు 6/6గా ఉన్న ఇమ్రాన్ కుడి కంటిచూపు, సరైన వైద్యం అందకపోవడం వల్ల ఇప్పుడు 15 శాతం కంటే తక్కువకు పడిపోయిందని నివేదికలో స్పష్టం చేశారు. కంటి వైద్యుడిని సంప్రదించేందుకు అనుమతించాలని పలుమార్లు కోరినా జైలు సూపరింటెండెంట్ పట్టించుకోలేదని పేర్కొన్నారు.

ఈ నివేదికతో పాకిస్థాన్ ప్రభుత్వం ఇరకాటంలో పడింది. దీనిపై తీవ్రంగా స్పందించిన సుప్రీంకోర్టు, ఇమ్రాన్‌కు వ్యక్తిగత వైద్యులతో చికిత్స అందించాలని, విదేశాల్లో ఉన్న తన కుమారులతో ఫోన్‌లో మాట్లాడేందుకు అనుమతించాలని ఆదేశాలు జారీ చేసింది. ఫిబ్రవరి 16వ తేదీలోగా తమ

ఆదేశాలను అమలు చేసి నివేదిక ఇవ్వాలని స్పష్టం చేసింది. రాజకీయ ఖైదీ పట్ల ప్రభుత్వ తీరును 'క్రిమినల్ నిర్లక్ష్యం'గా అభివర్ణించిన ట్రిబ్యూన్ పత్రిక, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది.ఇదిలా ఉండగా, వైద్య కారణాల దృష్ట్యా తోషాఖానా-×× కేసులో తనకు విధించిన శిక్షను నిలిపివేసి, బెయిల్‌పై విడుదల చేయాలని కోరుతూ ఇమ్రాన్ ఖాన్ శనివారం ఇస్లామాబాద్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కుడి కంటిలో రక్తం గడ్డకట్టడం వల్ల చూపు తీవ్రంగా దెబ్బతిన్నట్లు వైద్యులు నిర్ధారించారని ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు.

## దామోదరం సంజీవయ్యకు జగన్ నివాళి

### దామోదరం సంజీవయ్య జయంతి

### దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రి అంటూ జగన్ కితాబు

### పేదల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి అని ప్రశంస



దివంగత మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి నేడు. ఈ సందర్భంగా ఆయనకు వైసీపీ అధినేత జగన్ నివాళులు అర్పించారు. ఎక్స్ వేదికగా జగన్ స్పందిస్తూ... అణగారిన వర్గాల ఆశలకు ప్రతీకగా నిలిచిన నాయకుడు, దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య గారు అని కొనియాడారు. పేదల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి అని కితాబునిచ్చారు. ఆ మహనీయుడి సేవలను స్మరించుకుంటూ ఆయన జయంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్నానని తెలిపారు.

# చెట్లు చెత్తా చెదరం పరిశుద్ధ పనులు

కోవూరు పెన్ పవర్ ఫిబ్రవరి 14.
కోవూరు నియోజకవర్గ శాసనసభ్యురాలు పెద్దలు వేమిరెడ్డి ప్రశాంతమ్మ ఆదేశాల మేరకు కోవూరు టౌన్ అధ్యక్షులు ఇంతామల్లారెడ్డి సూచనలతో కోవూరు పెద్ద మసీదుకు సంబంధించిన ఈద్గా నందు చెట్లు,చెత్తా చెదారం పారిశుధ్య పనులను దగ్గర ఉండి శుభ్రపరుచుట జరిగినది .పై కార్యక్రమం నందు టీడీపీ టౌన్ ప్రధాన కార్యదర్శి షేక్ సాధిక్.వీఃఃు నసీర్ లియా మాలిక్ సన్నీ , హాఫీ, సాబ్బాషా, షేక్ బాబీ మైనార్టీ నాయకులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్న కోవూరు మైనార్టీ ప్రెసిడెంట్ షేక్ జహంగీర్ ఎమ్మెల్యే ప్రశాంతమ్మ ఆదేశాలకు హర్షం వ్యక్తం చేస్తున్న కోవూరు మైనార్టీలు.



పెన్ పవర్
రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా । తిరుపతి జిల్లా । చిత్తూరు జిల్లా । వై.ఎస్.ఆర్. కడప జిల్లా ।

# రంజాన్ ఏర్పాట్లపై ఎమ్మెల్యే ప్రశాంతమ్మ అధికారులతో టెలి కాన్ఫరెన్స్

## మసీదులు వద్ద మెరుగైన పరిశుద్ధ ఏర్పాట్లు చేయండి.

## విద్యుత్ మరియు తాగునీటి సరఫరాలో అంతరాయం రాకుండా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలి.

కోవూరు పెన్ పవర్ ఫిబ్రవరి 14.
పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో కోవూరు నియోజకవర్గంలోని ముస్లిం సోదరులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు అధికారులను ఆదేశించారు. ఈ మేరకు నియోజకవర్గంలోని అన్ని మండలాల తహశీల్దార్లు, ఎంపీడీవోలు, విద్యుత్ శాఖ మరియు గ్రామీణ తాగునీటి సరఫరా అధికారులతో ఆమె టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ మసీదుల వద్ద బ్లీచింగ్ చల్లడం, చెత్తను ఎప్పటికప్పుడు తొలగిస్తూ నిరంతరం మెరుగైన పారిశుద్ధ పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు. ప్రార్థన సమయాల్లో విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు ముందే పూర్తి చేయాలన్నారు. మసీదుల వద్ద తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని, నీటి సరఫరాలో ఎటువంటి అవాంతరాలు రాకుండా జాగ్రత్త పడాలని అధికారులను కోరారు.తహశీల్దార్లు మరియు ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ పంచాయతీ కార్యదర్శులు మరియు అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ఎటువంటి అసౌక్యరం కలగకుండా చూడాలన్నారు. ఎక్కడైనా సమస్య తలెత్తితే నెల్లూరులోని తన కార్యాలయాన్ని సంప్రదించాలని ఆమె స్పష్టం చేశారు. పవిత్ర రంజాన్ నెలలో ముస్లిం సోదరులు ఉపవాసాలు ఉంటున్న నేపథ్యంలో వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాల్సిన బాధ్యత స్థానిక అధికారులపై ఉందన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో కోవూరు నియోజకవర్గం పరిధిలోని ఐదు మండలాల తాసిల్దారులు, ఎంపీడీవోలు, బుచ్చిరెడ్డి పాళెం మున్సిపల్ కమిషనర్ మరియు గ్రామీణ నీటిపారుదల శాఖ, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు



# సీఎం పాలనా దక్షతకు బడ్జెట్ అద్దం పడుతోంది.

నెల్లూరు పెన్ పవర్ ఫిబ్రవరి 14.
రాష్ట్ర పునర్నిర్మాణానికి సీఎం కృషి చేస్తున్నారు అన్ని విభాగాల సంక్షేమానికి బడ్జెట్ లో పెద్దపీట వేశారు బడ్జెట్ సందర్భంగా సీఎం గారిని కలిసి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే ప్రశాంతమ్మ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్నిర్మాణమే ధ్యేయంగా ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్ ప్రజా రంజక పాలనకు నిదర్శనమని కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. శనివారం ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు కలిసిన ఎమ్మెల్యే ప్రశాంతమ్మ ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు పాలనా దక్షతను కొనియాడారు. అన్ని వర్గాల బలోపేతమే లక్ష్యంగా బడ్జెట్ రూపొందించారన్నారు. చంద్రబాబు గారు రూపకల్పన చేసిన స్వర్ణాంధ్ర - విజన్ 2047ను సాకారం చేసే దిశగా బడ్జెట్ ఉందన్నారు. గత ప్రభుత్వ అసమర్థ పాలన, నిర్లక్ష్యంతో ఆర్థికంగా కుదేలైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆర్థిక పరిపుష్టిని కలిగించే విధంగా బడ్జెట్ రూపొందించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ బడ్జెట్ అభివృద్ధి,



సంక్షేమం, భవిష్యత్ దిశగా ముందుకు తీసుకెళ్లే దృఢ సంకల్పానికి ప్రతీకగా నిలిచిందన్నారు. ప్రతి కుటుంబం ముఖంలో చిరునవ్వు కనిపించాలనే ఆశయం, ప్రతి యువకుడికి అవకాశాలు కల్పించాలనే దృష్టి, ప్రతి రైతు కష్టానికి గౌరవం చేకూర్చాలనే నిబద్ధతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మౌలిక సదుపాయాల్లో వేగవంతమైన అభివృద్ధి,
యువతకు ఉపాధి అవకాశాల సృష్టి
వంటి అనేక అంశాలు సమతుల్యంగా ప్రతిఫలించాయనీ పేర్కొన్నారు. సంక్షేమం మరియు అభివృద్ధి అనే రెండు చక్రాలపై రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లే సమగ్ర దృక్పథం ఇందులో ప్రతిబింబిస్తోందని చెప్పారు. ఇది నేటి



అవసరాలను తీర్చడమే కాకుండా, రేపటి తరాలకు బలమైన పునాది వేస్తోందన్నారు.
సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తోందని, విద్య, వైద్యం, వ్యవసాయం, పంచాయతీరాజ్, జల వనరులు, రహదారుల అభివృద్ధి, పింఛన్లు, ఐటీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా సంక్షేమానికి ఉదారంగా కేటాయింపులు జరిపి అభివృద్ధి పట్ల ప్రభుత్వ నిబద్ధతను నిరూపించారన్నారు

# పదవ తరగతి విద్యార్థులకు ప్రోత్సాహార్థం ప్యాడ్లు, జామెంట్రీ బాక్సుల పంపిణీ

కావలి ఆర్ సి ఇన్చార్జ్ పెన్ పవర్ ఫిబ్రవరి 14రాబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచుకుని స్థానిక జలదంకి ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రోత్సాహార్థం ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థి మరియు భారతీయ జనతా పార్టీ నెల్లూరు జిల్లా కార్యదర్శి వడ్డే శ్రీనాథ్ రెడ్డి శనివారం తన స్వంత ఖర్చులతో మొత్తం 97 మంది విద్యార్థినీవిద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు మరియు జ్యామెట్రీ బాక్సులను బహుమతిగా అందజేశారు.
ఈ సందర్భంగా శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు పరీక్షలను ఒత్తిడిగా కాకుండా అవకాశంగా చూడాలని సూచించారు. పదవ తరగతి జీవితం లో ఒక కీలక మలుపు అని పేర్కొన్నారు. మార్కులు మన వ్యక్తిత్వాన్ని నిర్ణయించవని, అయితే మంచి మార్కులు భవిష్యత్తులో ఉన్నత విద్య మరియు మెరుగైన ఉద్యోగావకాశాలకు మార్గం చూపుతాయని వివరించారు.విద్యార్థులు ప్రతిరోజూ క్రమబద్ధంగా చదువుకోవాలని, కనీసం మూడు గంటలు పాఠ్యాంశాలపై దృష్టి సారించాలని సూచించారు. మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా వినియోగాన్ని తగ్గించుకోవడం ద్వారా సమయాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి వారం సిలబస్ పునరావృతం చేయడం ద్వారా పరీక్షల భయం తగ్గి ఆత్మవిశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు. క్రమశిక్షణ, సమయపాలన మరియు ఆత్మవిశ్వాసం విజయానికి మూలాధారాలని అన్నారు.పేదరికం లేదా ప్రతికూల పరిస్థితులు విజయానికి అడ్డంకి కావని, సంకల్పం మరియు పట్టుదల ఉంటే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని



విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. పదవ తరగతి అనంతరం ఇంటర్మీడియట్, పాలిటెక్నిక్, ఐటీఐ, డిగ్రీ మరియు వివిధ ప్రొఫెషనల్ కోర్సులు వంటి అనేక అవకాశాలు అందుబాటులో ఉన్నాయని అవగాహన కల్పించారు. "పరీక్షలు భయపడాల్సినవి కావుడ సన్నద్ధంగా ఎదుర్కొనాల్సినవి" అని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు వింధ్యావళి, ఉపాధ్యాయులు మాల్యాద్రి, తిరుపతయ్య, దయాకర్, స్కూల్ చైర్మన్ సుందరయ్య యాదవ్, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ముడి కిషోర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వంటేరు రాకేష్ తదితరులు పాల్గొన్నారు



# దక్షిణ కాశీగా పేరొందిన బ్రాహ్మణక్రాక శివాలయం మహాశివరాత్రి వేడుకలకు ఆలయం ముస్తాబు

కావలి ఆర్ సి ఇంచార్జ్ పెన్ పవర్ ఫిబ్రవరి 14
జలదంకి మండలం బ్రాహ్మణ క్రాక శివాలయంను మహాశివరాత్రి వేడుకలకు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఆలయానికి రంగులు వేసి, విద్యుత్ దీపాలతో అలంకరించి ముస్తాబు చేశారు. బ్రాహ్మణక్రాక శివాలయం ఈ ప్రాంతంలో దక్షిణ కాశీగా పేరు పొంది భక్తుల నీరాజనాలను అందుకుంటుంది. దక్షిణ కాశీగా పూజలు అందుకుంటున్న ఈ శివాలయం హరిహర బుక్కరాయల కాలంలో నిర్మించినట్లు చారిత్రక ఆధారం. ఈ ఆలయంలో కాశీలో మాదిరిగా అమ్మవారి ఎదురుగా కోనేరు, స్వామి వారి ఎదురుగా స్మశానం ఉంది. దీనితో ఈ ఆలయం దక్షిణ కాశీగా పేరుపొందింది. కోనేరులో స్నానమాచరించి, నవగ్రహాలను పూజిస్తే సకల దోషాలు తొలగుతాయని ప్రతీతి. ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా ఈ ఆలయంలో మహాశివరాత్రి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. తెప్పోత్సవం గ్రామోత్సవములను అత్యంత ఘనంగా నిర్వహించనున్నారు. అలాగే పలు రకాల సంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు



# మహాశివరాత్రి వేళ భక్తుల ఆరోగ్యానికి భరోసా రూ.80 వేల విలువైన మందులు, నీటి బాటిళ్ల విరాళం

శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,ఫిబ్రవరి ,14:
శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీకాళహస్తి కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ తరఫున సుమారు రూ.80 వేల విలువైన మందులు, వాటర్ బాటిళ్లు దేవస్థానానికి అందజేశారు.ఈ సామగ్రిని స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఆలయ ఆవరణలో అందజేశారు. ఆలయ డిప్యూటీ ఈవో మరియు ట్రస్ట్ బోర్డ్ సభ్యులు విరాళాన్ని స్వీకరించారు.భారీగా తరలివచ్చే భక్తుల ఆరోగ్య పరిరక్షణ కోసమే ఈ సేవా కార్యక్రమం చేపట్టినట్లు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు



# వృత్తి విద్యపై వర్క్ షాప్

బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ ఫిబ్రవరి 14.
పిల్లలు కళ్ళతో చూసి, చేతితో తాకి, అనుభవ జ్ఞానంతో తెలుసుకోవడం వలన శాశ్వతంగా గుర్తుండి పోతుందని మండల విద్యాశాఖ అధికారి పాతపాటి వెంకటరత్నం అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం రామచంద్రాపురం పీఎం శ్రీ పాఠశాల విద్యార్థులను క్షేత్ర పర్యటనలో భాగంగా శనివారం చేనేత చీరల తయారీ విధానంపై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలను చీరలు తయారు చేస్తున్న కార్మికులు దగ్గరకు తీసుకెళ్లి తయారు చేస్తున్న విధానంపై విద్యార్థులకు వివరించారు. నేతన్నలను విద్యార్థులు పలు ప్రశ్నలు అడిగి అనుమానాలను నివృత్తి చేసుకున్నారు. చేనేత బట్టల తయారీలోని శ్రమను, సృజనాత్మకతను పిల్లలకు తెలియజేయడం వలన వారిలో శ్రమైక సౌందర్యం,గౌరవం పెరుగుతుందన్నారు. మగ్గాన్ని ఎలా నేస్తారో, రాట్నం ఎలా వడుకుతారో, ఆసు ఎలా తిప్పుతారో, నాడి, కండెల గురించి విద్యార్థులు ఆసక్తికరంగా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పి. వేదవతి, జిల్లా రిసోర్స్ గ్రూపు సభ్యులు గండికోట సుధీర్ కుమార్, ఉపాధ్యాయులు అరుణకుమారి,బ్రహ్మారెడ్డి, నిర్మల రసూల్,గంగాధర్, సిఆర్ఎంటి మాల్యాద్రి,విద్యార్థులు పాల్గొన్నారు



# భక్తితో యోగాసనండ ఆరోగ్యానికి మహాబలం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణ



శ్రీకాళహస్తి , పెన్ పవర్ ,ఫిబ్రవరి ,14 :
శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ధూర్జటి కళా ప్రాంగణంలో "భక్తితో యోగాసనండ ఆరోగ్యం మహాబలం" అనే ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.మాస్టర్ ఐలం సుజాత ఆధ్వర్యంలో ఆమె శిష్యబృందం యోగాసనాలతో కూడిన నృత్య ప్రదర్శనను శివభక్తి గీతాల నడుమ ప్రదర్శించి భక్తులను ఆకట్టుకుంది. పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు కార్యక్రమాన్ని ఆసక్తిగా వీక్షించారు.కార్యక్రమం అనంతరం దేవస్థానం ఏఈఓ హేమమాలిని, ట్రస్ట్ బోర్డు సభ్యులు దండి రాఘవయ్యాఆలయ అధికారులు కళాకారులను ప్రసాదాలు, సర్టిఫికెట్లతో సత్కరించారు



# ఇది ప్రజల ఆకాంక్షల బడ్జెట్



నెల్లూరు పెన్ పవర్ ఫిబ్రవరి 14.
కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అద్భుతంగా ఉంది అభివృద్ధి, సంక్షేమంతోపాటు అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రాధాన్యత.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్ అన్ని వర్గాల ఆకాంక్షలను ప్రతిబింబిస్తోందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర పునఃనిర్మాణం దిశగా రూ.3.32 లక్షల కోట్లతో అభివృద్ధి,సంక్షేమమే ఎజెండాగా బడ్జెట్ కేటాయింపులు కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. విద్యా శాఖకు 32 వేల కోట్లు, పంచాయతీ రాజ్ శాఖకు 23 వేల కోట్లు కేటాయించడం సంతోషంగా ఉందన్నారు. ఇక రోడ్లు, పోర్టులు, విద్యుత్ రంగాలకు భారీ కేటాయింపులు చేశారన్నారు. వ్యవసాయంపై ప్రధానంగా ఆధారపడిన నెల్లూరు జిల్లాలో లక్షలాదిమంది రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. రాజధాని అమరావతి, పోలవరానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి మధ్య సమతుల్యత సాధించడం ఒక కళ అయితేడ ఈ బడ్జెట్ ఆ కళను అత్యున్నత స్థాయిలో ఆవిష్కరించిందన్నారు.గ్రామీణ ప్రగతి నుంచి పట్టణ ప్రణాళిక వరకు, వ్యవసాయం నుంచి పారిశ్రామిక విస్తరణ వరకు, విద్య నుంచి వైద్యం వరకు ప్రతి రంగంలో సమగ్ర దృష్టితో రూపొందిన ప్రజాహిత పద్దు అని, అభివృద్ధి ఫలాలు అందరికీ అందేలా కేటాయింపులు చేయడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమైందని కొనియాడారు.

## కాలం చెల్లిన తినుబండారాల

# ప్యాకెట్లు అమ్మకాలు

### -పట్టించుకోని ఆహార భద్రత అధికారులు..



కలిగిరి పెన్ పవర్ ఫిబ్రవరి 14.
కలిగిరి మండలం కృష్ణారెడ్డిపాలెం గ్రామంలో పాఠశాలకు 50 మీటర్ల పరిధిలో గల దుకాణాల్లో కాలం చెల్లిన తినుబండారాల ప్యాకెట్లు అమ్మకాలు నిర్వహిస్తున్నారని, అవి తిని పిల్లలు అస్వస్థతకు గురవుతున్నారని అయినా ఆహార భద్రత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తినుబండారాలు అమ్మకాలు నిర్వహించేవారి దుకాణాల్లో ఆహార భద్రత అధికారులు తనిఖీలు నిర్వహించక పోవడంతో దుకాణ దారులు కొందరు కాలం చెల్లిన తినుబండారాలు కూడా అమ్మకాలు నిర్వహిస్తున్నారని ఇకనైనా అధికారులు స్పందించి కాలం చెల్లిన తినుబండారాల ప్యాకెట్లు అమ్మకాలు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేకుంటే పిల్లలు అనారోగ్యానికి గురై వారికి ఏమైనా అయితే దానికి అధికారులు బాధ్యత వహించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు





## వైసీపీ నాయకులే ఆక్రమణలకు పాల్పడి మాపై ఆరోపణలా?

### - టీడీపీనేతల సూటి ప్రశ్న

పలమనేరు,పెన్ పవర్, ఫిబ్రవరి 14,
నియోజకవర్గ వైసీపీ నాయకులు శుక్రవారం టీడీపీ నాయకుల భూఆక్రమణలపై మాట్లాడిన విషయం పాఠకులకు విదితమే. కాగా దీనిపై శనివారం టీడీపీ కార్యాలయంలో నాయకులు పాత్రికేయుల సమావేశం నిర్వహించి వైసీపీ నాయకుల ఆరోపణలను తిప్పికొట్టారు.ఇందులో గంగవరం మాజీ సర్పంచ్ మురళి మాట్లాడుతూ..తమకు 1954లో నాఆధీనం లోని భూమికి పెద్దల పేరుతో డిపట్టాను పొందామని,అందులో సుమారు 70 సంవత్సరాలుగా వ్యవసాయము చేస్తున్నామని,అది అక్రమం కాదని,పూర్తిగా పెద్దల నుండీ సంక్రమించినదని అన్నారు.బైపాస్ రోడ్డు ప్రక్కన 337-3 నందున్న 16సెంట్లు చెరువు పోరంబోకు దాదాపు 30సంవత్సరాలకు పైగా నా అనుభవంలో ఉంది,అలాగే సబ్ డివిజన్ అయింది,పైగా ఇది కోర్టుపరిధిలో ఉంది.ఇవి రెండూ మాకు సక్రమంగా వచ్చిన ఆస్తులే ఈ విషయం నాపై ఆరోపణలు చేసిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రహ్లాద తెలుసుకోవాలి.కబ్జా అంటే మీ వైసీపీ పార్టీకి చెందిన గంగవరం సర్పంచ్ 304 (రుద్రభూమి)సర్వే నెంబర్లో అనుభవంలో ఉన్నట్లు అనుభవపత్రం పొంది 314 సర్వే సరిహద్దులతో సర్పంచ్ తనయునికి దాన విక్రయం చేశారు. అలాగే ప్రస్తుత సర్పంచ్, ఉపసర్పంచ్,ఎంపీటీసిల బంధువులు మరియు ఇతర వైసీపీ నాయకులు పేరుతో గంగవరం ఫ్లైఓవర్ వద్దనున్న గుంత పోరంబోకు 319సర్వే నెంబర్లో మొత్తం 12మంది పేర్లతో అనుభవ ధ్రువపత్రాలను అక్రమంగా పొందారు, ఇవి అక్రమాలు కదా అని ప్రశ్నించారు.అలాగే సమీపంలోని 336సర్వే లో బీసీల శ్మశానానికి దారికోసం పోరాడితే అది కూడా తప్పేనా అని ఆయన అన్నారు. గంగవరం ఎస్సి సెల్ అధ్యక్షులు రవి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలో వైసీపీ నాయకులపై అక్రమంగా కేసులు పెట్టారని ఆరోపించారు, ఇది పూర్తిగా అవాస్తవమని గత వైసీపీ ప్రభుత్వంలో ఎన్ని కేసులు కూటమి నాయకులపై పెట్టారు, ఇప్పుడు వైసీపీ నాయకులపై ఎన్ని నమోదయ్యాయని చూసి మాట్లాడాలని ఆయన హితవు పలికారు.పట్టణ పార్టీ కార్యదర్శి గిరిబాబు మాట్లాడుతూ.. వైసీపీ నాయకుల అన్యాయాలను,అక్రమాలపై ప్రశ్నిస్తే వాటికి సమాధానం చెప్పకుండా డొంకతిరుగుడు సమాధానం చెప్పాడమేమిటని ప్రశ్నించారు. కలగటూరు టీడీపీ నాయకులు శివాజీ(శివ) మాట్లాడుతూ..మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రహ్లాద అధికారంలో ఉన్నప్పుడు సొంత సామాజిక వర్గానికి ఎటువంటి న్యాయం చేశారో చెబితే తెలుసు కొంటామని,అప్పుడు మీరు ఇసుక రవాణా లో మిగిలిన వారికి ఏమాత్రం తక్కువ లేదన్నారు.అప్పటి ఇసుక రవాణా ధాటికి డ్యామ్ సైతం కూలిపోయిందని ఆయన ఆరోపించారు. ఇందులో మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న, టీడీపీ నాయకులు నాగరాజు,శ్రీధర్, మదన్,గణేష్,మురళి,గంగవరం సోమశేఖర్ గౌడ్,ప్రతాప్ కుమార్ రెడ్డి,బాలాజీ,గిరిధర్ గోపాల్,అరుణ్,అశోక్, శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అధ్వానంగా నాయుడుపేట

# వీధి రోడ్లు

### - పట్టించుకోని మున్సిపల్ అధికారులు

నాయుడుపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 14
జిల్లాలోనే అత్యధిక వార్షిక ఆదాయం గల నాయుడుపేట మున్సిపాలిటీలో వీధి రోడ్లు అద్వాన్నంగా ఉన్నాయి.సుమారు 60 వేల మంది జనాభాతో 25 వార్డులతో విస్తరించి ఉన్న నాయుడుపేట మున్సిపాలిటీకి సుమారు ఏటా పది కోట్ల రూపాయల వార్షిక ఆదాయం వస్తున్నట్లు తెలుస్తోంది.కాగా మున్సిపాలిటీలో ప్రధాన వీధులతో పాటు కాలనీలోని వీధి రోడ్లు సైతం అధ్వానంగా ఉన్నాయి. పట్టణంలోని పలు కాలనీల్లో చిరుజల్లులకే వీధి రోడ్లు జలమయం అవుతున్నాయి. మున్సిపాలిటీ అభివృద్ధి పేరుతో రాజకీయ నాయకులు,బడా బాబులు ఉన్న ప్రాంతాల్లో సిమెంట్ రోడ్లు,డ్రైనేజీ కాలవలు నిర్మిస్తూ పట్టణ శివారు ప్రాంతాల్లో సిమెంట్ రోడ్లు డ్రైనేజీ కాలవలు నిర్మించకపోవడంతో ఆ ప్రాంత ప్రజల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నాయుడుపేట పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయం ఎదుట ఉన్న వీధి రోడ్లు అధ్వానంగా ఉన్నాయి.గత వైసిపి పాలనలో ఈ ప్రాంతంలో వీధి రోడ్లు నిర్మించేందుకు నిధులు మంజూరు అయినప్పటికీ నిర్మాణ పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ పనులు చేపట్టకపోవడంతో నిధులు మళ్లించినట్లు తెలిసింది.ఈ ప్రాంతంలో సిమెంటు రోడ్డు, డ్రైనేజీ కాలవలు లేకపోవడంతో మురుగనీరు వీధి రోడ్లపై చేరి దుర్గంధం వెదజల్లుతుంది.దీనితో ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా తమ ప్రాంతంలో సిమెంట్ రోడ్లు డ్రైనేజీ కాలవ నిర్మాణాలు చేపట్టాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.



## ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత గాలి మురళి నాయుడు ఓటు హక్కు వినియోగం

శ్రీకాళహస్తి, పెన్ పవర్, ఫిబ్రవరి,14 :
శ్రీకాళహస్తిలో జరిగిన ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ న్యాయవాది గాలి మురళి నాయుడు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.
ప్రతి ఐదేళ్లకు ఒకసారి నిర్వహించే ఈ ఎన్నికలు శ్రీకాళహస్తి కోర్టు ఆవరణలో శ్రీకాళహస్తి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రశాంతంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కిలారి లక్ష్మయ్య నాయుడు, సీనియర్ న్యాయవాది పట్టాభిరెడ్డి, సురేంద్ర ముదిరాజ్, కుమార్, కళ్యాణ్ కుమార్, వెంకటాద్రి, దుష్యంత్ యాదవ్, జబ్బార్ భాష, కొండల శివప్రసాద్, కాకి చిన్న అంకయ్య తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.



### దివంగత మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 105వ జయంతి వేడుకలకు విచ్చేసిన రూరల్ డిఎస్పి శ్రీనివాసరావు

#### డి.ఎస్.పి చేతుల మీదుగా నిరుపేద మహిళలకు చీరలు, దుప్పట్లు పంపిణి

నెల్లూరు పెన్ పవర్ ఫిబ్రవరి 14.
నెల్లూరు నగరంలోని స్థానిక అంబేద్కర్ భవన్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత దామోదరం సంజీవయ్య 105వ జయంతి వేడుకలను సంజీవయ్య విగ్రహ కమిటీ చైర్మన్ పల్లం వెంకయ్య, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు కొప్పాల రఘు, సీనియర్ దళిత నేత బొ బొమ్మిళ్ళ బాల చెన్నయ్య ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేసిన నెల్లూరు రూరల్ డిఎస్పి గరమనేని శ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు సోమశేఖర్ వరప్రసాద్, దళిత నేత కుడుముల సుబ్బారావు, దళిత బాబు, న్యాయవాది ఇండ్ల వెంకటరమణ, దాసు మరియు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ పరిరక్షణ కమిటీ జిల్లా సలహాదారులు వేరతాటి వెంకటేశ్వర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## బాల్య వివాహాలను నిర్మూలించాలి

### -అవగాహన ర్యాలీలో కొట్టే సాయి ప్రసాద్ పిలుపు

శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,ఫిబ్రవరి ,14 :
శ్రీకాళహస్తి: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీకాళహస్తిలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కల్పించే లక్ష్యంతో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.
సుమారు 200 మంది స్కౌట్స్, గైడ్స్, రోవర్లు, రేంజర్లు ప్లకార్డులు చేతపట్టి “వద్దు.. వద్దు.. బాల్య వివాహాలు వద్దు”, “బాల్యంలో పుస్తెల భారం వద్దు” అంటూ నినాదాలు చేస్తూ పట్టణ వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీని రాజగోపురం వద్ద కొట్టే సాయి ప్రసాద్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చదువుకునే వయస్సులో వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాలను ప్రోత్సహించిన వారిపై కూడా కేసులు నమోదు అవుతాయని హెచ్చరించారు. మహాశివరాత్రి ఉత్సవాల్లో భక్తులకు సేవలందించడం కూడా యువత బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిషనర్లు ఎం.ఎం. రెడ్డి, టి. రమేష్ బాబు, యూత్ చైర్మన్ అజారుద్దీన్, గైడ్ కెప్టెన్లు పద్మావతి, నిర్మల, సరిత, స్కౌట్స్ మాస్టర్లు మురళి, సుబ్రహ్మణ్యం, మహేంద్ర, ధనుష్, మణికంఠ, రోవర్ లీడర్ ఆంజనేయులు, జ్యోతి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.ర్యాలీ ప్రారంభ స్థలం శ్రీకాళహస్తీశ్వరాలయం పరిసరాల్లో జరిగింది.





## నెల్లూరులో ఘనంగా దామోదరం సంజీవయ్య 105వ జయంతి వేడుకలు

నెల్లూరు పెన్ పవర్ ఫిబ్రవరి 14.
ముఖ్య అతిథులుగా హాజరైన డిఆర్ఓ విజయ్ కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శోభారాణినెల్లూరు నగరంలోని స్థానిక అంబేద్కర్ భవన్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత దామోదరం సంజీవయ్య 105వ జయంతి వేడుకలను సంజీవయ్య విగ్రహ కమిటీ చైర్మన్ పల్లం వెంకయ్య, దళిత నేతలు కొప్పోలు రఘు, దళిత బాబు, బొమ్మిళ్ళ బాల చెన్నయ్య, కుడుముల సుబ్బారావు, సభాధ్యక్షులు జ్యోతి సోమశేఖర్ వరప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిఆర్ఓ విజయ్ కుమార్, నెల్లూరు రూరల్ డిఎస్పి ఘంటామనేని శ్రీనివాసులు రావు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి శోభారాణి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఆర్ఓ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి పదంలో నడిపించడంతోపాటు అట్టడుగు వర్గాల అభ్యున్నతికి దామోదరం సంజీవయ్య చేసిన సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. అనంతరం పేదలకు దుప్పట్లు చీరలు పంపిణీ చేశారు.



## శివరాత్రి ఉత్సవాల్లో శివమెత్తిన గిత్తలు



కొడవలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 14.
గండవరంలో గంభీరంగా వృషభ రాజముల బల ప్రదర్శన
శివరాత్రి ఉత్సవాల్లో శివమెత్తిన గిత్తలు: ప్రారంభించిన వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి.
తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు మామిడాల మధు
గండవరం గ్రామ చరిత్రలో మరో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. శ్రీ గంగా పార్వతి ఉదయ కాళేశ్వర స్వామివార్ల మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన ఎద్దుల బల ప్రదర్శన చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామరెడ్డి తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు మామిడాల మధు ఈ పోటీలను ఘనంగా ప్రారంభించి, మన సాంప్రదాయ క్రీడల ప్రాముఖ్యతను చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ ఆలు మాలకొండయ్య, మరియు పలువురు కూటమి నాయకులు మరియు సర్పంచులు కార్పొరేటర్లు పాల్గొని సందడి చేశారు, ఎదుల పోటీలకు ప్రోత్సాహ బహుమానం గా మామిడాల మధు ఐదు వేల రూపాయలు ఇచ్చారు...

# నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలో 27 కోట్ల రూపాయలతో 240 అభివృద్ధి

నెల్లూరు పెన్ పవర్ ఫిబ్రవరి 14.
పనులలో భాగంగా 30వ డివిజన్ రెవెన్యూ కాలనీ లో జరుగుతున్న సి.సి. రోడ్డు పనులను నగర కార్పొరేషన్ అధికారులతో కలిసి పరిశీలించిన టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.ఎన్నడు లేని విధంగా కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి 30వ డివిజన్ లో అభివృద్ధి పనులకు 8 కోట్ల 53 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది.టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి గత నెల 24వ తేదీన 27 కోట్లతో 240 అభివృద్ధి పనులకు స్థానిక ప్రజల చేత శంకుస్థాపనలు చేయించాం. ఇచ్చిన మాట ప్రకారం 60 రోజుల్లో అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రజలకు అందిస్తాం. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి 240 అభివృద్ధి పనులలో 131 అభివృద్ధి పనులు కాంక్రీట్ పనులు పూర్తయ్యాయి, క్యూరింగ్ దశలో ఉన్నాయి . టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఇంత మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కూటమి ప్రభుత్వానికి మీ అందరి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి నెల్లూరు రూరల్ అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ యువనేత, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ జిల్లా మంత్రులు పొంగూరు నారాయణ ఆనం రామ నారాయణ రెడ్డి నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నెల్లూరు టీడీపీ పార్లమెంటరీ అధ్యక్షుడు శాసన మండలి సభ్యులు బీద రవిచంద్ర నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.
పై కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ , కో క్లస్టర్ ఇంచార్జ్, డివిజన్ అధ్యక్షులు, టిడిపి, బీజేపీ, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# గంగమ్మగుడి చైర్మన్ డాక్టర్ మురుగన్ ఆధ్వర్యంలో యూట్యూబ్ ఫార్మేషన్ డే

## - కేక్ కట్ చేసి సంబరాలు జరిపిన యూట్యూబ్ సభ్యులు

పలమనేరు,పెన్ పవర్, ఫిబ్రవరి 14, పట్టణంలోని గంటావూరు గంగమ్మగుడి చైర్మన్ డాక్టర్ మురుగన్ ఆధ్వర్యంలో శనివారం యూట్యూబ్ ఫార్మేషన్ డే వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా యూట్యూబ్ సభ్యులు భారీసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈసందర్భంగా యూట్యూబ్ సభ్యులు ఉత్సాహంగా నినాదాలు చేస్తూ భారీబైక్ ర్యాలీ నిర్వహించారు.డాక్టర్ మురుగన్ చేతుల మీదుగా కేక్ కట్ చేసి, అందరికీ మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఒక సంవత్సరం ముందు నేనెవరో ఎవరికీ పెద్దగా తెలియదు,యూట్యూబ్ సోదరుల వలన ప్రజలు నన్ను గుర్తిస్తున్నారని, సహకరించిన ప్రతి ఒక్క యూట్యూబ్ ఛానల్ మిత్రుడికి కృతజ్ఞతలు తెలిపారు.యూట్యూబ్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్ర మరియు సభ్యులు మాట్లాడుతూ..ఆధునిక కాలంలో యూట్యూబ్ ప్రజలకు ఎంతో మేలు చేస్తోందని కొనియాడారు. ముఖ్యంగా సమాచారాన్ని వేగంగా చేరవేయడంలో యూట్యూబ్ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ప్రతిభ ఉన్న వారికి తమ నైపుణ్యాలను ప్రపంచానికి చాటిచెప్పేందుకు ఇది ఒక గొప్ప వేదిక అని పేర్కొన్నారు.విద్య, వినోదం మరియు ఉపాధి అవకాశాలను కల్పించడంలో యూట్యూబ్ పాత్ర మరువలేనిదని వివరించారు. యూట్యూబర్స్ ను గుర్తించి యూట్యూబ్ ఫార్మేషన్ డే ను ఘనంగా నిర్వహించిన గంటావూరు గంగమ్మ గుడి చైర్మన్ సేవారత్న డాక్టర్ మురుగన్ కు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలోపలమనేరు యూట్యూబ్ అసోసియేషన్ అధ్యక్షులు
సీసీక్రియేషన్స్ చంద్ర,సభ్యులు
ఆర్.ఆర్.న్యూస్ భాను,
పి.న్యూస్ హేమంత్,



ఎస్.డి.న్యూస్ దేవేంద్ర,
ఎస్.ఎం.న్యూస్ మస్తాన్,పీ.వీ.న్యూస్ వినాయక,ఎం.ఎన్.9. నౌషాద్,ఎం.సి.9.సురేష్,భానుతేజ్ టీవీ పూల మోహన్,జీ.న్యూస్ గజేంద్ర,వందర్ న్యూస్ రాయుడు,కే.న్యూస్ షాహీన,డివోషనల్ న్యూస్ అభిరామ్ ఎన్.జె.కె.న్యూస్ కుమార్,పలమనేర్ టీవీ 1 జగన్నాథం,వి1,న్యూస్ వినోద్ కుమార్,వెంకీ లోకల్ న్యూస్ వెంకటేష్తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన విద్యను విద్యార్థులకు అందించాలి

పలమనేరు,పెన్ పవర్, ఫిబ్రవరి 14,
మెరుగైన విద్యను విద్యార్థులకు అందించాలని డిఈఓ రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం
పట్టణంలోని పలు పాఠశాలలను ఆయన ఆకస్మిక తనిఖీ చేపట్టారు.పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో స్టడీ అవర్ను పరిశీలించి, విద్యార్థుల అభ్యాస స్థాయిని సమీక్షించారు. ప్రార్థన సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి అయిన దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి క్రమశిక్షణ,పట్టుదల, కష్టపడి చదివే అలవాటు ద్వారా ఉత్తమఫలితాలు సాధించాలని ప్రేరణాత్మక సందేశం అందించారు.అనంతరం ఉపాధ్యాయులతో 10వ తరగతి 100రోజుల యాక్షన్ ప్లాన్ పై సమగ్ర చర్చ నిర్వహించారు. విద్యార్థుల పరీక్ష జవాబు పత్రాలను పరిశీలించి,లోపాలను గుర్తించి మెరుగైన ఫలితాల సాధనకు అవసరమైన సూచనలు,మార్గదర్శకాలు అందించారు.తదుపరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి 10వ తరగతి విద్యార్థులతో సమావేశమై మంచి ఫలితాల కోసం అనుసరించాల్సిన పద్ధతులను వివరించారు.విద్యార్థుల నోట్ పుస్తకాలను పరిశీలించి,బోధన నాణ్యతపై ఉపాధ్యాయులకు తగుసూచనలు అందించారు.అదే సమయంలో పాఠశాలలో అమలవుతున్న అటల్ టింకరింగ్ లాబ్స్ కార్యక్రమాన్ని పరిశీలించి,విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆవిష్కరణాత్మక దృక్పథం పెంపొందించేందుకు ప్రోత్సహించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా పరిశీలించి,నాణ్యత ప్రమాణాలపై సూచనలు ఇచ్చారు.
తదుపరి విద్యానగర్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి జీఎఫ్ఎల్ఎన్ కార్యక్రమానికి సంబంధించిన 75 రోజుల కార్యాచరణ ప్రణాళికను సమీక్షించారు.తరగతులలో నిర్వహిస్తున్న కార్యకలాపాలను ప్రత్యక్షంగా వీక్షించి, ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల పాఠన -లేఖన నైపుణ్యాల పెంపుకు ఉపాధ్యాయులకు స్పష్టమైన మార్గనిర్దేశం చేశారు.అలాగే భవిత సెంటర్ మరియు ఎంఈఓ కార్యాలయంలో నిర్వహణా విధానాలను పరిశీలించి,పరిపాలనలో సమర్థత పెంపు, విద్యార్థుల సమగ్ర అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పలమనేరు మండల ఎంఈఓ లీలారాణి, బాలసుందరం మరియు సీఆర్ఎంసీలు పాల్గొని,విద్యా



ప్రమాణాల మెరుగుదలకు సంబంధించిన అంశాలపై చర్చించారు. విద్యా నాణ్యతను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు అందరూ సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిస్తూ, ఉపాధ్యాయుల సేవలను అభినందించారు.ఇందులో జిల్లా సైన్స్ అధికారి మోహన్ సింగ్,బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుజాత,ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంషీర్,మరియు సిఆర్ఎంటిలు ఎంఈఓ ఆఫీస్ స్టాఫ్ పాల్గొన్నారు

# ప్రజల సమస్యలపై చర్చించిన పలమనేరు పరిరక్షణ సమితి సభ్యులు

పలమనేరు,పెన్ పవర్, ఫిబ్రవరి 14,
పలమనేరు పరిరక్షణ సమితి కార్యవర్గ సమావేశం శనివారం పట్టణంలోని ఎన్జీఓ హోమ్ నందున్న పిపిఎస్ కార్యాలయంలో ఆసంస్థ అధ్యక్షులు నరసింహులు ఆధ్వర్యంలో జరిగింది. సమావేశంలో సభ్యులు పలు ప్రజా సమస్యలను ప్రస్తావిస్తూ వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ప్రభుత్వ శాఖలను డిమాండ్ చేశారు.పలమనేరు బజారు వీధితో పాటు పలు రోడ్లలో ట్రాఫిక్ సమస్యలు రోజురోజుకూ తీవ్రమవుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణకు తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.అదేవిధంగా బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు విషయంలో పలమనేరు ప్రాంత ప్రజల మనోభావాలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పరిగణనలోకి తీసుకోవాలని సమితి డిమాండ్ చేసింది. పలమనేరు ప్రాంతంలో స్టేషన్ ఏర్పాటు చేయాలని,దీనిపై ప్రజా మద్దతుతో నిరంతర పోరాటం కొనసాగించాలని సమావేశం తీర్మానించింది.గ్యాస్ ఏజెన్సీలు వినియోగదారుల నుండీ అక్రమంగా డెలివరీ ఛార్జీలు వసూలు చేస్తున్నప్పటికీ అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై కార్యదర్శి నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో తక్షణ విచారణ జరిపి వినియోగదారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గంగవరం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కొత్త బస్ స్టాప్ ఏర్పాటు చేయడానికి సంబంధిత అధికారుల వద్ద ప్రాతినిధ్యం వహించాలని కమిటీ సభ్యుడు వీరభద్రగౌడ్ సూచించారు.సముద్రపల్లి ఎస్టికాలనీలో నివసిస్తున్న అంగవైకల్యం మరియు అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఇప్పటికే కొంత తోడ్పాటు అందించిన నేపథ్యంలో,ఈ దఫా కమిటీ సభ్యుడు,దాత రాఘవయ్య సహకారంతో వీల్చైర్ అందజేయాలని సమావేశం నిర్ణయించింది.పలమనేరు పట్టణంలో మటన్, చికెన్ ధరలు అధికంగా పెంచడం,అపరిశుభ్ర పరిస్థితుల్లో విక్రయాలు జరగడం పట్ల సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఆటో వాలాలు ఛార్జీలు అసహజంగా వసూలు చేస్తున్న నేపథ్యంలో ప్రతి ఆటోలో ధరల బోర్డులు, మీటర్ల వ్యవస్థ అమలు చేయాలని రవాణాశాఖ అధికారులను విజ్ఞప్తి చేశారు.పట్టణంలో చెత్త ఎక్కడ పడితే అక్కడ పడవేయకుండా పౌరులు తమ ఇల్లు లాగా పరిశుభ్రంగా ఉంచుకోవడానికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రామచంద్ర,పొన్ముడి, సన్నీరాజు,విజయకుమార్,సాంబయ్య,రెడ్డప్ప,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు



# పాఠశాలల అభివృద్ధిలో దాతలు భాగం కావాలి

## -డిఈఓ రాజేంద్రప్రసాద్ పిలుపు



పలమనేరు,పెన్ పవర్, ఫిబ్రవరి 14,పాఠశాల అభివృద్ధిలో దాతలు భాగం కావాలని డిఈఓ రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు.శనివారం పట్టణంలోనిప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నూతనంగా భోజనశాలను నిర్మించారు.ఇందులో విద్యార్థులు కింద కూర్చోవడం గమనించిన దాతలు శ్రీపురం సీతారామయ్య, శేగు నరసింహులు శెట్టి నరేంద్రబాబు మరియు పాఠశాల ఉపాధ్యాయురాలు ఉషారాణి కలిసి 20బంతి చాపలు మరియు 30 లీటర్ల సామర్థ్యం కలిగిన ఆరువాటర్ క్యాన్లను డిఈఓ చేతులమీద పాఠశాలకు అందించారు.ఇవి సుమారు 200 మంది విద్యార్థులు కూర్చోవడానికి ఉపకరిస్తాయి.ఈ సందర్భంగా డిఇఓ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ..దాతలు ఈ విధంగా పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని అప్పుడే విద్యార్థులకు కూడా ప్రేరణగా ఉంటుందన్నారు.ఇలాగే పలమనేరు పాఠశాలల్లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ అధికారులు లీలారాణి,బాలసుబ్రమణ్యం పాఠశాల ప్రధానోపాధ్యాయులు షంషీర్ పాల్గొని దాతలను అభినందించారు.

# బలిజ సంక్షేమ సంఘ భవన నిర్మాణానికి విరాళాల వెల్లువ 22న భూమిపూజ



శ్రీకాళహస్తి, పెన్ పవర్ ,ఫిబ్రవరి ,14 :
బలిజ సంక్షేమ సంఘం భవన నిర్మాణ కార్యక్రమానికి బలిజ కుటుంబాల పెద్దలు, వాకర్స్ బలిజ సభ్యులు విరాళాలతో ముందుకు వచ్చారు. అంజిమేడు గ్రామానికి చెందిన తిరుమల శెట్టి నరేష్ రాయల్ రూ.10,000 విరాళంగా అందజేశారు. కార్యక్రమానికి హాజరైన పెద్దలందరికీ గరికపాటి చంద్రశేఖర్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెల 22వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు భూమిపూజ నిర్వహించనున్నట్లు వెల్లడిస్తూ, బలిజ కుటుంబ సభ్యులందరూ కుటుంబసమేతంగా హాజరై సంఘం ఏర్పాటు చేసే అల్పాహార విందులో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

# భక్తి, దాతృత్వం, సేవాభావం కలగలిసి ముక్కంటి సన్నిధిలో మరోసారి మనసులు కదిలించే దృశ్యం కనిపించింది.

శ్రీకాళహస్తి, పెన్ పవర్, ఫిబ్రవరి ,14 :
మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల పవిత్ర వేళ, శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి భక్తితో నిండిన హృదయంతో బొబ్బా ధనశేఖర్సునీత దంపతులు రూ.15,116లను విరాళంగా సమర్పించారు.ముక్కంటి కృప తమ కుటుంబంపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షిస్తూ చేసిన ఈ సేవ భక్తుల హృదయాలను తాకింది. ఆలయ ఈవో టి. బాపిరెడ్డి విరాళాన్ని స్వీకరించి దాతలకు ప్రత్యేక దర్శన సౌకర్యాలు కల్పించగా, స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వదించారు.ఈ పవిత్ర కార్యక్రమంలో ఆలయ ఏఈవో మోహన్ పాల్గొని దాతలను అభినందించారు.భక్తి సంప్రదాయాలకు చిరునామాగా నిలిచిన శ్రీకాళహస్తిలో ఇటువంటి సేవలు మరింత ప్రేరణగా నిలుస్తున్నాయి అన్నదానం ద్వారా అనేక ఆకలులకు తృప్తి, అనేక హృదయాలకు ఆనందం పంచుతున్నాయి.



# ఉచిత కంటి పరీక్షా శిబిరానికి విశేష స్పందన 36 మందికి ఉచిత శుక్ల ఆపరేషన్లు

శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,ఫిబ్రవరి, 14 :
త్రినేత్ర వైద్యాలయ ట్రస్ట్ మరియు భక్త కన్నప్ప కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలోబీపీ అగ్రహారం, శ్రీకాళహస్తిలోని సీతారామ మందిరం వద్ద ఉచిత కంటి పరీక్షా శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో 122 మంది పరీక్షలు చేయించుకోగా, 36 మందికి కంటి శుక్లాలు (క్యాటరాక్ట్) ఉన్నట్లు గుర్తించారు. గుర్తించిన వారందరికీ భక్త కన్నప్ప కంటి ఆసుపత్రిలో ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శిబిరానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ ఉచిత మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాన్ని హాస్పిటల్ సిబ్బంది జయచంద్రప్ప, ఎన్. దామోదర్, ఎం. ప్రియా, ఎన్. స్వాతి, వై. యామిని, ఎం. రవి లతో పాటు గ్రామస్తులు సి. రత్నం రెడ్డి, స్వామి రెడ్డి భరత్ కుమార్ రెడ్డి, సి. కుమార్, రవికుమార్ మరియు ఆలయ కమిటీ సభ్యులు విజయవంతం చేశారు.



# సీఎం చంద్రబాబును కలిసిన సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ...

సూళ్లూరుపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 14
ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా శనివారం సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ అమరావతిలోని అసెంబ్లీ ప్రాంగణంలో గల ముఖ్యమంత్రి ఛాంబర్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రితో రాష్ట్ర బడ్జెట్ అంశాలు,సూళ్లూరుపేట నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించారు.రాష్ట్ర బడ్జెట్ 2026-27లో మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ,తల్లికి వందనం వంటి పథకాలకు పెద్దపీట వేయడం పట్ల ఎమ్మెల్యే విజయశ్రీ ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి మార్గదర్శకత్వంలో ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ మహిళా సాధికారతకు,సామాజిక అభివృద్ధికి నిదర్శనం అన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలోని పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి,ప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి అందిస్తున్న అండదండలు అభినందనీయం అన్నారు.స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణంలో మహిళా ప్రజాప్రతినిధులుగా తాము పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు.



## జిల్లా విద్యాశాఖాధికారి ఆకస్మిక తనిఖీ

పలమనేరు,పెన్ పవర్, ఫిబ్రవరి 14,



గంగవరం మండలం లోని కీలపట్ల ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి రాజేంద్రప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేసారు.ఇందులో భాగంగా పదవ తరగతి వందరోజుల ప్రణాళిక నిర్వహణ,ఉపాధ్యాయుల పనితీరును గురించి సమావేశం నిర్వహించారు. విద్యార్థుల ప్రగతి గురించి సమీక్షించారు. అలాగే అటల్ టింకరింగ్ ల్యాబ్ పరిశీలన చేయడం జరిగింది. విద్యార్థులచేత మంచి ప్రయోగాలు చేయించి సృజనాత్మకను వెలికి తీయాలని అన్నారు. తదనంతరం పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు.విద్యార్థులు ఒత్తిడి లేకుండా పబ్లిక్ పరీక్షలు రాయాలని,ప్రేరణాత్మక ప్రసంగం చేశారు.10వ తరగతి పరీక్షలు జీవితానికి కీలకమైన మలుపని,క్రమశిక్షణతో చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు.పరీక్షలకు సిద్ధమయ్యే విధానం, సమయపాలన, పునశ్చరణ,మోడల్ పేపర్ల సాధనపై విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. ఈ సమవేశంలో గంగవరం మండల విద్యాశాఖాధికారి 1 వేణుగోపాల్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు లత,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలపై మహాశివుని ఆశీసులు మెండుగా ఉండాలి



కోవూరు పెన్ పవర్ ఫిబ్రవరి 14. శివం అంటే చైతన్యమని, శివుడు లింగాకారంలో ఉద్భవించిన పవిత్ర దినం మహాశివరాత్రి సందర్భంగా నెల్లూరు జిల్లా ప్రజలకు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా, కోవూరు ప్రజలపై మహా శివుని ఆశీస్సులు మెండుగా ఉండాలన్నారు. "ఓం నమశ్శివాయ" మంత్రోచ్చారంతో మన హృదయాలు పావనంగా మారాలన్నారు. అభిషేక ప్రియుడైన శివుడు ఆది దేవుడని కోరిన వరాలిచ్చే భోళా శంకరుడి అనుగ్రహంతో ప్రజల జీవితాలు ఆనందమయం కావాలని ఒక ప్రకటనలో ఆకాంక్షించారు. శివరాత్రి నాడు భక్తి శ్రద్ధలతో జాగరణ చేసి పరమేశ్వరుడిని ఆరాధించాలని కోరారు. శివతత్వం సర్వ మానావాళికి సదా అనుసరణీయమని ఆయన పేర్కొన్నారు. శుభాలు కలిగించే ఆ శంకరుడి అనుగ్రహంతో నెల్లూరు జిల్లా పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు

## గుడిమల్లం పరశురామేశ్వరుడికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి...







ఏర్పేడు:ఫిబ్రవరి 14, పెన్ పవర్

తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం గుడిమల్లం గ్రామంలో వెలసిన శ్రీ పరుశురామేశ్వర స్వామి వారిని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి శనివారం దర్శించుకున్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రభుత్వం తరఫున స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ముందుగా ఆలయ సాంప్రదాయం ప్రకారం మేళ తాళాల మధ్య పట్టు వస్త్రాలను తలపై ధరించి మంత్రి ఎమ్మెల్యే ఆలయానికి చేరుకున్నారు. దేశంలోనే అత్యంత పురాతనమైన మొట్టమొదటి సైవక్షేత్రంగా గుడిమల్లానికి ప్రత్యేక గుర్తింపు ఉందని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆలయ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఐఏఎస్ మరియు ఉన్నతాధికారులు పోలీస్ యంత్రాంగం పాల్గొని భద్రతను పరిరక్షించారు.



## మలిశెట్టి సీతారాం స్మారక సాహిత్య పురస్కార ప్రదానోత్సవం

పలమనేరు,పెన్ పవర్,ఫిబ్రవరి 14,

పలమనేరుకు చెందిన దివంగత కెమిస్ట్రీ అధ్యాపకులు శ్రీమలిశెట్టి సీతారాం పేరిట ఏర్పాటు చేసిన మలిశెట్టి సీతారాం స్మారక పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమం హైదరాబాద్ రవీంద్రభారతిలో శనివారం వైభవంగా జరిగింది.ఎమ్మెస్సార్ ఎడ్యుకేషనల్ ట్రస్టు కార్యదర్శి మలిశెట్టి శ్యాంప్రసాద్,కోశాధికారి సుజన ఈకార్యక్రమాన్ని నిర్వహించారు.పలమనేరు రచయితల సంఘం తరపున ఆర్.మాధవ్ పలమనేరు బాలాజీ, జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి ఈ కార్యక్రమంలో పాల్గొని రచయితలను సత్కరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ రచయిత వి. రాజారామ మోహనారావుకు జీవన సాఫల్య పురస్కారం మరియు యువ రచయిత్రి కుమారి ఊహకి వార్షిక సాహిత్య పురస్కారం ప్రదానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా 2025వ సంవత్సరంలో నిర్వహించిన జాతీయస్థాయి కథలపోటీలో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు.ఈ పోటీలో మొదటి బహుమతిని వి.శాంతి ప్రబోధ(న్యూరోచిప్డ్ మనిషి) ద్వితీయ బహుమతిని కిరణ్ జమ్మలమడక (నీది నీదికాదు),తృతీయ బహుమతిని పొత్తూరి సీతారామరాజు(ధన్వంతరి )అందుకున్నారు. ఐదు ప్రోత్సాహక బహుమతులు మరో ఆరు కథలతో కథాప్రపంచం 2025 పుస్తకం ఆవిష్కరించ బడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రతెలుగు, సంస్కృత అకాడెమీ చైర్మన్ శరత్ చంద్ర, ప్రముఖ సాహితీవేత్తలు విహారి,వేమూరి సత్యనారాయణ,టీవీ చలనచిత్ర నటుడు కిషోర్ దాస్,నాటక కథారచయిత తులసి బాలకృష్ణ,సాహితీవేత్తలు దాసరి అమరేంద్ర, ఘంటసాల నిర్మల, చీకోలు సుందరయ్య, రచయితలు నాగశేషు, సారథి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మెడికల్ మాఫియాను అరికట్టాలి - సీపీఐ, ఏఐటీయూసీ




గూడూరు, పెన్ పవర్, ఫిబ్రవరి,14:

రాష్ట్రంలో పెరుగుతున్న మెడికల్ మాఫియాను అరికట్టాలని డిమాండ్ చేస్తూ సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గూడూరు టవర్ క్లాక్ వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ. శశికుమార్, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి కే. నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో వైద్య ఆరోగ్య వ్యవస్థ నిర్వీర్యమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ మెడికల్ ఆస్తులను ప్రైవేటుపరం చేసే ప్రయత్నాలను వ్యతిరేకిస్తామని హెచ్చరించారు.

నకిలీ మందుల తయారీ, మెడికల్ షాపులపై పర్యవేక్షణ లోపం, ప్రైవేట్ ఆస్పత్రుల అధిక వసూళ్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మెడికల్ మాఫియాపై పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ, ఏఐటీయూసీ, ఇన్సాఫ్, ఆటో యూనియన్, ప్రజా నాట్యమండలి, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు గోపాలయ్య, క్రాంతి కుమార్, చల్లా వెంకటేశ్వర్లు, సయ్యద్ రిజ్వాన్, వెంకటేశ్వర్లు, ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## నందమూరి బాలకృష్ణ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే డా.పాశిం సునీల్ కుమార్.



గూడూరు, పెన్ పవర్, ఫిబ్రవరి,14:

ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాల సందర్భంగా హిందూపురం నియోజకవర్గ శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ ను ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు,భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. రాష్ట్ర ప్రగతికి సమిష్టిగా కృషి చేయాలని అభిప్రాయపడ్డారు.

## బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యా సామగ్రి పంపిణీ



గూడూరు, పెన్ పవర్, ఫిబ్రవరి,14:

బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చెన్నూరులోని జడ్పి బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థినులకు విద్యా సామగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అసోసియేషన్ సభ్యుడు శనగ మౌళి కుమారుడు శనగ లోక్షిత్ పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థినులకు స్టేషనరీ సామగ్రి, ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఎన్నో సంవత్సరాలుగా విద్యార్థులకు సహాయం చేస్తూ ఆదర్శంగా నిలుస్తోందని ప్రశంసించారు.పదో తరగతి విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కృషి చేస్తే విజయాలు సాధించగలరని, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు

## అన్నదానం కన్నా గొప్ప దానం లేదు కృప సేవా చారిటబుల్ ట్రస్ట్



గూడూరు, పెన్ పవర్, ఫిబ్రవరి,14:

చిల్లకూరు మండలం శారద నగర్ చెరువు కట్ట గిరిజన కాలనీలో కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి నెల రెండో శనివారం నిర్వహించనున్న శాశ్వత అన్నదాన కార్యక్రమానికి ఇది ఆరంభంగా జరిగింది.చిల్లకూరులోని అమృత విలాస్ అధినేతలు సుద్ద రాసి పెంచలయ్య, మాధవి దంపతుల సంపూర్ణ సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు కటకం శ్రీనివాసులు మాట్లాడుతూ అన్నదానం అన్నిటికంటే గొప్పదానమని, ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడం భగవంతునికి చేసే సేవతో సమానమని తెలిపారు. సేవా కార్యక్రమానికి సహకరించిన దాతల దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ట్రస్ట్ ఉపాధ్యక్షుడు అత్తి మంజరి గోపాల్, కన్వీనర్ రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## బుసారెడ్డి శ్రీకాంత్ రెడ్డికి భరత్ భూషణ్ సన్మాన్ అవార్డు

గూడూరు, పెన్ పవర్, ఫిబ్రవరి,14:

గూడూరులోని లిటిల్ ఏంజిల్స్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ బుసారెడ్డి శ్రీకాంత్ రెడ్డికి కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఎన్ ఐ టి ఐ అయోగ్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మక భరత్ భూషణ్ సన్మాన్ అవార్డు ప్రదానం చేశారు.ఫిబ్రవరి 14న మహారాష్ట్రలోని అహ్మద్నగర్ లో జరిగిన ఘన కార్యక్రమంలో ఈ అవార్డును అందజేశారు.




కార్యక్రమాన్ని ఫిరోజ్ ఖాన్ నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్యను అందించడంలో లిటిల్ ఏంజిల్స్ పబ్లిక్ స్కూల్ గత 40 సంవత్సరాలుగా చేస్తున్న సేవలను గుర్తిస్తూ ఈ గౌరవాన్ని అందజేశారు.శ్రీకాంత్ రెడ్డి దార్శనిక నాయకత్వం గ్రామీణ విద్యార్థుల సాధికారతకు, విద్యా ప్రమాణాల మెరుగుదలకు కీలకంగా నిలిచిందని నిర్వాహకులు ప్రశంసించారు. ఈ అవార్డును అందుకున్న సందర్భంగా ఆయన తన బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ గౌరవం లిటిల్ ఏంజిల్స్ పబ్లిక్ స్కూల్కు గర్వకారణంగా నిలిచింది.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
'ఐదు రోజులకు'
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి'
93948 55244
షరతులు వర్తిస్తాయి

## స్నేహితుడని ఆశ్రయమిస్తే.. ఇంట్లోనీ బంగారం దోచుకెళ్లాడు...

**-20 ఏళ్ల స్నేహానికి నమ్మకద్రోహం -25 తులాల బంగారం తస్కరించిన టక్కరి దొంగ...-పైరవీలు చేయిస్తా, అధికారులు మంత్రులకు వారధి...**

తిరుపతి: ఫిబ్రవరి 14, పెన్ పవర్

కాలం మారుతున్నా, మనుషుల మధ్య నమ్మకం అన్నది కనుమరుగవుతోందని చెప్పడానికి ఈ ఘటనే నిదర్శనం. రెండు దశాబ్దాల సుదీర్ఘ పరిచయాన్ని మంటగలిపి, స్నేహితుడి ఇంట్లోనే భారీ దొంగతనానికి పాల్పడ్డాడు ఓ కిలాడీ స్నేహితుడు.

ఇక పూర్తి వివరాల్లోకి వెళ్తే

తిమ్మసముద్రంకు చెందిన వెంకటరెడ్డి తిరుపతిలోని ఎస్.ఎల్.వి సూపర్ మార్కెట్ అపార్ట్మెంట్లో నివసిస్తూ, చిన్న హోటల్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. రాయచోటి ప్రాంతంలోని మోదివీడు గ్రామానికి చెందిన పార్థసారథి రాజు తో వెంకటరెడ్డికి గత 20 ఏళ్లుగా సన్నిహిత పరిచయం ఉంది. ఈ సుదీర్ఘ కాలంలో ఇద్దరి మధ్య నమ్మకం బలపడింది.

**మాయమాటలతో మోసం...**

పార్థసారథి రాజు రాజకీయ పలుకుబడి ఉన్నట్లు నమ్మబలికాడు. ప్రధానమంత్రి తో దిగిన ఫోటోలు అధికార పార్టీ మంత్రులతో దిగిన ఫోటోలు చూపిస్తూ, ఆన్లైన్ భూ రిజిస్ట్రేషన్లు, సెటిల్మెంట్లు చేయిస్తానని వెంకటరెడ్డిని నమ్మించాడు. ఈ నేపథ్యంలో రేణిగుంట వేణుగోపాలపురంలోని దళిత కుటుంబాలకు చెందిన భూముల రిజిస్ట్రేషన్ పేరుతో పెద్ద మొత్తంలో డబ్బు అవసరమని నమ్మబలికాడు.



వారి నుండి లక్ష రూపాయలు వసూలు చేశాడు.

**అదును చూసి అపహరణ...**

స్నేహితుడిని గుడ్డిగా నమ్మిన వెంకటరెడ్డి, తన వద్ద ఉన్న కొంత నగదు ఇవ్వడమే కాకుండా, ఇంకా డబ్బు సరిపోకపోతే తన ఇంట్లో ఉన్న 250 గ్రాముల (25 తులాల) బంగారాన్ని కూడా చూపిస్తానని భరోసా ఇచ్చాడు. అలాగే స్నేహితుడే కదా అనే నమ్మకంతో పార్థసారథిని తన ఇంటికే తీసుకెళ్లి భోజనం పెట్టి 250 గ్రాముల బంగారాన్ని చూపించాడు.

ఆ రాత్రి ఇద్దరూ కలిసి నిద్రపోయారు. అయితే, అర్ధరాత్రి



వెంకటరెడ్డికి ఒక అత్యవసర కాల్ రావడంతో ఆయన బయటకు వెళ్లారు. ఇదే అదునుగా భావించిన పార్థసారథి, స్నేహితుడు లేని సమయం చూసి బీరువాలో ఉన్న 250 గ్రాముల బంగారాన్ని దొంగిలించి అక్కడ నుండి పరారయ్యాడు.

**నమ్మకద్రోహం మరియు చోరీ...**

"కంటికి కనిపించే ఫోటోలను, కల్లబొల్లి మాటలను నమ్మి జీవితాంతం కష్టపడి సంపాదించుకున్న సొమ్మును పరాయి వ్యక్తుల చేతిలో పెట్టడం ఎంత ప్రమాదకరమో ఈ ఘటన హెచ్చరిస్తోంది

# వైసీపీకి పెద్దన్నయ్య పాత్ర ఎవరిది...

**నెల్లూరు, ఫిబ్రవరి 14, (న్యూస్ పల్స్):** సింహం సింగిల్.. మాది ఎప్పుడు ఒంటరి పోరాటమే. కాంగ్రెస్ పార్టీ నే లెక్క చేయలేదు.. సోనియా గాంధీనే ఖాతరు చేయలేదు.. ఇలా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేయని ప్రకటన లేదు. పెద్ద పెద్ద డైలాగులు ఆ పార్టీ శ్రేణులకు వెన్నతో పెట్టిన విద్య. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ ప్రయాణాన్ని గమనిస్తే ఒక విచిత్రమైన పరిస్థితి కనిపిస్తుంది. ఒక బలమైన ప్రాంతీయ పార్టీగా చెప్పుకుంటూనే.. కష్టం వస్తే బిజెపి సాయం తీసుకోవడం.. అదే బిజెపికి జాతీయస్థాయిలో మద్దతు తెలపడం ఇట్టే అర్థమవుతుంది. అయితే ఇదంతా రాష్ట్ర ప్రయోజనాల కోసం కాదు. వ్యక్తిగత కేసులతో పాటు రాజకీయ ప్రయోజనం కోసమే. అయితే ఇప్పుడు కూడా బిజెపి తమను కాపాడుతోందని బిల్డప్ ఇస్తున్నారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు.తాజాగా టీటీడీ లడ్డు వివాదానికి సంబంధించిన అంశాలతో రాజకీయ ప్రకంపనలు రేగుతున్నాయి ఆంధ్ర ప్రదేశ్ లో. ఇప్పుడు కూడా బిజెపి తమ వెనుక ఉందని ప్రచారం చేసుకుంటున్నాయి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. అయితే జగన్మోహన్ రెడ్డి పై ఉన్న పాత కేసులు, వివేకా హత్య నుంచి మొదలుకొని తాజా స్కామ్ ల వరకు దర్యాప్తు చూస్తే ఒక అడుగు ముందుకు.. నాలుగు అడుగులు వెనక్కి అన్నట్టు ఉంది. తమ వెనుక బిజెపి ఉందని వైసీపీ నేతలు చెబుతున్నారు



అంటే రాజీ పడినట్టే కదా. అయితే బలమైన ప్రాంతీయ పార్టీ అని చెప్పుకునే వైయస్సార్ కాంగ్రెస్ లేనిపోని ప్రగల్భాలు పలకడం ఏమిటంటే.. పోనీ ఏదో రాష్ట్ర ప్రయోజనాల కోసం చేస్తున్నారు అంటే అది కాదు. కేవలం జైలు శిక్షలతో పాటు కేసుల కోసమే అన్నది బహిరంగ రహస్యం. విశ్వసనీయత అనే పెద్ద మాటలు వాడితే ఆ పార్టీకే నష్టం.ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని కాపాడాల్సిన అవసరం భారతీయ జనతా పార్టీకి లేదు. ఎందుకంటే సిద్ధాంత పరంగా కూడా ఆ రెండు పార్టీల భావజాలం వ్యతిరేకమే. ఎందుకంటే దళితులతో పాటు మైనారిటీ ఓటు బ్యాంకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఉంటుంది. ఆ రెండు వర్గాలు భారతీయ జనతా పార్టీకి వ్యతిరేకమే. రెండు పార్టీల మధ్య పొత్తు కుదిరే పని కాదు. గెలిచిన తర్వాత చట్టసభల్లో కేవలం మద్దతు మాత్రమే తెలుపుకోగలరు. అయితే ఏపీలో కూటమిలో ఉన్న బిజెపి మిగతా రెండు పార్టీలతో పోల్చుకుంటే తమను టార్గెట్ చేయడం లేదన్నది వైసీపీ మాట. అయితే ఏపీలో ఎలాగు పొత్తులో భాగంగా సీట్లతో పాటు ఓట్లు పెంచుకుంటుంది బిజెపి. కానీ వైసిపి చేస్తున్న ప్రచారానికి చెక్ చెప్పకుంటే మాత్రం బిజెపికే నష్టం. ఇప్పటికే వైసిపి తప్పులను ఎత్తిచూపుతోంది నేషనల్ మీడియా. మరోవైపు బిజెపి హిందుత్వవాదంతో బలంగా ముందుకు వెళుతుండగా.. ఆ వాదానికి తూట్లు పొడిచేలా వైసిపి ఏపీలో వ్యవహరించిందన్నది ప్రధాన ఆరోపణ. అటువంటి పార్టీతో అంటగాకడం నష్టమే. అయితే బిజెపిలో ఎటువంటి లోపం లేకపోయినా.. వైసిపి మాత్రం బిజెపి నీడలో ఉండాలని ప్రచారం చేసుకోవడం మాత్రం కాషాయ దళానికి నష్టం. తెలుసుకోకుంటే ఆ పార్టీకి ముప్పు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## అన్నామలై... ఏపీ నుంచి రాజ్యసభకు...

**విజయవాడ, ఫిబ్రవరి14, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఇప్పుడు అందరి దృష్టి త్వరలో జరగనున్న రాజ్యసభ ఎన్నికలపైనే ఉంది. జూన్ నెలలో ఖాళీ కానున్న నాలుగు స్థానాల కోసం మే నెలలో నోటిఫికేషన్ రానుంది. అధికార కూటమిలో అప్పుడే సమీకరణాలు వేడెక్కాయి. ముఖ్యంగా కూటమిలోని మూడు పార్టీలు ఈ స్థానాలను ఎలా పంచుకుంటాయి? అభ్యర్థులు ఎవరు? అనే అంశంపై రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది.వచ్చే జూన్ 21తో ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న నలుగురు సభ్యుల పదవీకాలం ముగియనుంది. ప్రస్తుతం అసెంబ్లీలో ఉన్న బలాబలాల దృష్ట్యా, ఈ నాలుగు స్థానాలూ అధికార కూటమికే దక్కడం ఖాయం. ప్రచారం జరుగుతున్న దాని ప్రకారం టీడీపీ 2 స్థానాలు, బీజేపీ ఒకటి, జనసేన ఒక స్థానాన్ని పంచుకునే అవకాశం ఉంది.జనసేన పార్టీకి కేటాయించే ఒక స్థానం కోసం పారిశ్రామికవేత్త లింగమనేని రమేశ్ పేరు దాదాపు ఖరారైనట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పటి నుంచి పవన్ కళ్యాణ్‌కు సన్నిహితంగా ఉండటం, ఆర్థికంగా అండగా నిలవడమే ఆయనకు సానుకూల అంశాలని విశ్లేషకులు భావిస్తున్నారు. పార్టీలో ఇతర నేతలు కూడా ఉన్నప్పటికీ, సామాజిక, వ్యక్తిగత సమీకరణాల దృష్ట్యా పవన్ ఆయనవైపే మొగ్గు చూపుతున్నట్లు సమాచారం.తెలుగుదేశం పార్టీకి దక్కే రెండు స్థానాల్లో ఒకదానికి సానా సతీష్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ప్రస్తుతం ఆయన రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మరోసారి ఆయనకు అవకాశం ఇవ్వాలని చంద్రబాబు యోచిస్తున్నట్లు టాక్. ఇక రెండో స్థానం కోసం టీడీపీలో భారీ పోటీ నెలకొంది. పార్టీ కోసం దశాబ్దాలుగా పనిచేస్తున్న సీనియర్లు, ఇటీవలే పార్టీలో చేరిన కీలక నేతలు ఈ సీటును ఆశిస్తున్నారు. అధిష్టానం మాత్రం సామాజిక సమతుల్యతను దృష్టిలో ఉంచుకుని అభ్యర్థిని ఎంపిక చేసే ఆలోచనలో ఉంది.అయితే బీజేపీ నుంచి ఎవరు ఎంపికవుతారనేది ఇప్పుడు ఆసక్తి రేపుతోంది. ఎవరి అంచనాలకు అందని విధంగా, అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తూ ఓ కొత్త పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆయనే కె.అన్నామలై. తమిళనాడు బీజేపీ మాజీ అధ్యక్షుడైన అన్నామలైని ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యసభకు పంపే వ్యూహంలో కేంద్ర బీజేపీ పెద్దలు ఉన్నట్లు సమాచారం. దీని వెనుక బలమైన రాజకీయ కారణాలు ఉన్నాయని విశ్లేషణలు వినిపిస్తున్నాయి.తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల వేడి కొనసాగుతోంది. అక్కడ పార్టీ అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పించినందుకు అన్నామలై కొంత అసంతృప్తిగా ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆయనను జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశపెట్టడం ద్వారా ఆ అసంతృప్తిని చల్లార్చవచ్చని హైకమాండ్ భావిస్తోంది. మాజీ ఐపీఎస్ అధికారిగా, ముక్కుసూటిగా మాట్లాడే నేతగా అన్నామలైకు దక్షిణాది యువతలో మంచి క్రేజ్ ఉంది. ఆయన రాజ్యసభలో ఉంటే దక్షిణాది సమస్యలపై గళం విప్పే అవకాశం ఉంటుంది. టీడీపీ యువనేత నారా లోకేశ్ కు, అన్నామలైకు మధ్య మంచి స్నేహం ఉంది. గతంలో అన్నామలై ఎన్నికల ప్రచారానికి కూడా లోకేశ్ వెళ్లారు. ఈ నేపథ్యంలో అన్నామలై అభ్యర్థిత్వానికి టీడీపీ నుంచి కూడా ఎటువంటి అభ్యంతరం ఉండే అవకాశం లేదు.మరోవైపు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసినప్పటి నుంచి రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు విజయసాయి రెడ్డి. అయితే ఇటీవల మళ్లీ రాజకీయాల్లో యాక్టివ్ అవుతానని ప్రకటించిన విజయసాయి రెడ్డి పేరు కూడా తెరపైకి వచ్చింది. ఆయన రాజ్యసభకు నామినేట్ అవుతారని కొందరు భావిస్తున్నప్పటికీ, అది బీజేపీ కోటాలో జరుగుతుందా లేదా అన్నది సస్పెన్స్. ఆయన ఇటీవల హిందూ ధర్మం, జాతీయ అంశాలపై చేస్తున్న వ్యాఖ్యలు బీజేపీకి అనుకూలంగా ఉండటం గమనార్హం.ఏది ఏమైనా, జూన్ రాజ్యసభ ఎన్నికలు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కొత్త మలుపులు తిప్పబోతున్నాయి. అన్నామలై వంటి జాతీయ స్థాయి గుర్తింపు ఉన్న నేత ఏపీ నుంచి వెళ్తారా? లేదా స్థానిక సమీకరణాలకే పార్టీలు మొగ్గు చూపుతాయా? అన్నది మరికొద్ది రోజుల్లో తేలిపోనుంది.

## మూడేళ్ల ముందు నుంచే వర్క్ షురూ...

**విజయవాడ, ఫిబ్రవరి 14, పెన్ పవర్:** ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్లు సమీపిస్తోంది. 2024 జూన్ లో వచ్చిన ఫలితాల్లో కూటమి ఏకపక్ష విజయం సాధించింది. 164 స్థానాల్లో గెలుపొందింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కీలక నేతలంతా ఓడిపోయారు. అయితే మరోసారి అదే పట్టును కొనసాగించాలని చూస్తోంది కూటమి. ముఖ్యంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కీలక నేతలు ఓడిపోయిన నియోజకవర్గాలపై ఇప్పుడు దృష్టి పెట్టింది. మరోసారి అక్కడ కూటమి గెలిచేలా గట్టి ప్రణాళికలు వేస్తోంది. ఎట్టి పరిస్థితుల్లో చాన్స్ ఇవ్వకూడదని భావిస్తోంది. అందుకే వైసీపీ కీలక నేతల నియోజకవర్గాల విషయంలో గట్టి పట్టుదలతోనే ఉంది. తాజాగా జరిగిన కలెక్టర్ల రివ్యూలో ఆ జిల్లా మంత్రులకు సైతం సీఎం చంద్రబాబు నిర్దేశించినట్లు తెలుస్తోంది. అభివృద్ధిని చేయడం ద్వారా వైసీపీ కీలక నేతలకు చాన్స్ లేకుండా చూడాలన్నది చంద్రబాబు ఆలోచనగా సమాచారం.వైసీపీ కీలక నేతలుగా చాలామంది ఉన్నారు. అటువంటివారు మొన్నటి ఎన్నికల్లో ఓడిపోయారు. మరోసారి వారు గెలవకుండా ఉండాలని చూస్తున్నారు చంద్రబాబు. అందులో భాగంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావు, గుడివాడ అమర్నాథ్, పేర్ని నాని, కొడాలి నాని, వల్లభనేని వంశీ మోహన్, అంబటి రాంబాబు, జోగి రమేష్, ఆర్కే రోజా వంటి వారు మరోసారి అసెంబ్లీకి రాకుండా చేయాలన్న లక్ష్యంతో ఉన్నట్టు కనిపిస్తున్నారు. వారి విషయంలో జిల్లా మంత్రులతో పాటు ఎమ్మెల్యేలకు కీలక టాస్కులు ఇచ్చారు. అభివృద్ధి పరంగా చేపట్టాల్సిన అంశాల గురించి ఆయా జిల్లా కలెక్టర్లతో చర్చించారు సీఎం చంద్రబాబు.2024 అసెంబ్లీ ఎన్నికల్లో నాటి జగన్ క్యాబినెట్లో ఉన్న వారంతా ఓడిపోయారు. ఒక్క పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాత్రమే గెలిచారు. అయితే ఈసారి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కూడా ఓడించాలని చూస్తున్నారు చంద్రబాబు. ఎంతవరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 40 శాతం ఓటు బ్యాంకు గురించి ఆలోచన చేస్తోంది తప్ప.. ప్రధాన నియోజకవర్గాల్లో పట్టు తప్పుతోందని గ్రహించడం లేదు. అయితే ఈసారి జగన్ మోహన్ రెడ్డి సైతం సీనియర్లను బరిలో దించే అవకాశం ఉంది. అయితే అటువంటి నియోజకవర్గాలను ఎంపిక చేసుకున్న చంద్రబాబు ఎమ్మెల్యేలకు కీలక సూచనలు చేస్తున్నారు. అధికార యంత్రాంగం పరంగా కూడా అక్కడ ప్రత్యేక అభివృద్ధి పనులు చేపట్టాలని భావిస్తున్నారు. తద్వారా ఆ నియోజకవర్గాలను తిరిగి నిలబెట్టుకోవాలని చూస్తున్నారు. తాజాగా కలెక్టర్ల సదస్సులో దీనిపైనే కీలక ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఎట్టి పరిస్థితుల్లో వారు మరోసారి గెలవకూడదు అన్నది చంద్రబాబు ప్రణాళికగా తెలుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

## జోష్ నింపుతున్న ఆత్మీయ కలయిక...

**విజయవాడ, ఫిబ్రవరి 14, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో యువనేత, విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సరికొత్త రాజకీయ ఒరవడికి శ్రీకారం చుట్టారు. కేవలం పాలన, రాజకీయాలకే పరిమితం కాకుండా, ప్రజాప్రతినిధులతో కుటుంబ సభ్యుల తరహా బంధాన్ని పటిష్టం చేసుకునే దిశగా ఆయన అడుగులు వేస్తున్నారు. "ఆత్మీయ కలయిక ఇల్లే వేదిక" పేరుతో లోకేష్ చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.సాధారణంగా రాజకీయ భేటీలు అంటే వ్యూహాలు, ప్రతివ్యూహాలు, విమర్శలు, ప్రతివిమర్శలతో కూడి ఉంటాయి. కానీ, లోకేష్ నిర్వహిస్తున్న ఈ సమావేశాలు అందుకు పూర్తి భిన్నం. ఉండవల్లిలోని తన నివాసంలో పార్లమెంటు నియోజకవర్గాల వారీగా ప్రజాప్రతినిధులను వారి కుటుంబ సభ్యులతో సహా ఆహ్వానించి, ఒక ఆత్మీయ విందును ఏర్పాటు చేయడం ద్వారా లోకేష్ అందరినీ ఆశ్చర్యపరిచారు.ఈ నూతన సంప్రదాయానికి తొలి వేదికగా మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గం నిలిచింది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న తరుణంలో, ఎమ్మెల్యేలు తమ కుటుంబాలతో సహా లోకేష్ నివాసానికి తరలివచ్చారు. మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావు, కాగిత కృష్ణప్రసాద్, మండలి బుద్ధప్రసాద్, వర్ల కుమార్ రాజా, బోడే ప్రసాద్, చీఫ్ విప్ జి.వి. ఆంజనేయులు తమ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. పార్లమెంటు సమావేశాల వల్ల ఎంపీ బాలశౌరి, విదేశీ పర్యటనలో ఉన్న కారణంగా వెనిగండ్ల రాము ఈ సమావేశానికి హాజరుకాలేకపోయారు.ఈ కలయికలో లోకేష్ చూపిన ఆతిథ్యం ప్రత్యేకంగా నిలిచింది. తన నియోజకవర్గమైన మంగళగిరిలోని చేనేత కార్మికుల నైపుణ్యానికి గుర్తింపుగా, వచ్చిన ఆడపడుచులందరికీ మంగళగిరి పట్టుచీరలను బహూకరించి తన ఆత్మీయతను చాటుకున్నారు. ఇది కేవలం బహుమతి మాత్రమే కాదు, తన నియోజకవర్గ నేతన్నల పట్ల ఆయనకున్న గౌరవానికి, అతిథుల పట్ల ఉన్న మర్యాదకు నిదర్శనం.ఈ సమావేశంలో కేవలం మాటలు, ముచ్చట్లే కాదు.. బాధ్యత కూడా కనిపించింది.

# మళ్లీ ముద్రగడతో రాజకీయం

**కాకినాడ, ఫిబ్రవరి 14, పెన్ పవర్:**
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కాపు నేతల్లో ఒక కొత్త వివాదం ప్రారంభం అయ్యింది. ముద్రగడ పద్మనాభం కు జగన్మోహన్ రెడ్డి ప్రాధాన్యత ఇవ్వడంపై ఇప్పుడు ఆ సామాజిక వర్గం నేతలు ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. ముద్రగడ రాజకీయ నిర్ణయాలు బాగుండవని.. ఆయనను నమ్ముకొని రాజకీయాలు చేయడం అంత మంచిది కాదని వైసీపీ కాపు నేతలు చెబుతున్నారు. ఇటీవల అంబటి రాంబాబు ఎపిసోడ్లో ముద్రగడ పద్మనాభం లేఖ రాయడం పై కాపు నేతలు ఆగ్రహంగా ఉన్నారు. తెలుగుదేశం పార్టీ కాపు నేతలకు అన్యాయం చేసిందంటూ చెబుతూ ఆయన రాసిన లేఖ కలకలం సృష్టిస్తోంది. అయితే అది కూటమి ప్రభుత్వం కంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే సెగలు రేపినట్లు వార్తలు వచ్చాయి. అనవసరంగా ముద్రగడ పద్మనాభం ను హైలెట్ చేయడం పగదని సొంత పార్టీ నేతలే జగన్మోహన్ రెడ్డి వైఖరిపై ఆగ్రహంగా ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది.గడిచిన ఎన్నికలకు ముందు ముద్రగడ పద్మనాభం తన కుమారుడితో కలిసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముందుగా ఆయన జనసేనకు వెళ్తారని ప్రచారం నడిచింది. అయితే ఆయనతో మేలు కంటే కీడు అధికమని పవన్ కళ్యాణ్ కు చంద్రబాబు సూచించినట్లు వార్తలు వచ్చాయి. అందుకే పవన్ కళ్యాణ్ సైతం వెనక్కి తగ్గారు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన ముద్రగడ పద్మనాభం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పవన్ కళ్యాణ్ ను ఓడించడంతోపాటు జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేస్తానని శపథం చేశారు. పిఠాపురంలో పవన్ కళ్యాణ్ ను ఓడిస్తానని కూడా సవాల్ చేశారు. అలా ఓడించకపోతే తన పేరును ముద్రగడ పద్మనాభ రెడ్డి గా మార్చుకుంటానని ప్రకటన చేశారు. అయితే ఆయన మాటలను గోదావరి జిల్లాల్లో కాపు సామాజిక వర్గం అస్సలు పట్టించుకోలేదు. అయితే పవన్ కళ్యాణ్ విషయంలో ముద్రగడ రెచ్చగొట్టిన వ్యాఖ్యలే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కాపులను దూరం చేశాయని ఆ సామాజిక వర్గ నేతలు భావించారు. ఆ ఎన్నికల్లో దారుణ ఓటమి ఎదురైంది. కానీ ఇప్పుడు కూడా జగన్మోహన్ రెడ్డి ముద్రగడ పద్మనాభంను ముందు పెట్టి రాజకీయం చేయడం ఏమిటి అనే ప్రశ్న వినిపిస్తోంది.వాస్తవానికి ముద్రగడ పద్మనాభం 1989 లోనే చివరిసారిగా ఎమ్మెల్యేగా అయ్యారు. 1995లో ప్రత్తిపాడునియోజకవర్గంలో ఆయన ఓడిపోవడంతో తిరిగి ఆ నియోజకవర్గ వైపు చూడనని తేల్చి చెప్పారు. 2009లో పిఠాపురం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 2014లో ఇండిపెండెంట్గా పోటీ చేసి ఓటమి చవి చూసారు. తరచూ అభిప్రాయాలు మార్చుకోవడం, అన్ని పార్టీల నాయకత్వాలతో విభేదాలు ఏర్పడడం వంటివి ముద్రగడ పద్మనాభం కు మైనస్ గా మారాయి. ఆయన ద్వారా కాపులను ఆకర్షించాలన్న ప్రయత్నం సరి కాదన్నది వైసీపీ నేతల వాదన. తాజాగా



అంబటి రాంబాబు ఎపిసోడ్లో ప్రభుత్వానికి ముద్రగడ పద్మనాభం లేఖ రాశారు. ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఆయన హై కమాండ్ ఆదేశాలు లేనిదే లేఖ రాయరు. అటువంటిది వంగవీటి మోహన్ రంగా, ముద్రగడ పద్మనాభం, అంబటి రాంబాబు తదితరులను టిడిపి వేధించిందని లేఖ రాశారు ఘాటుగా. అయితే దీని ద్వారా లాభం కంటే నష్టమే అధికమని.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కాపులు మరింత దూరం జరుగుతారు అన్నది వారి భయం.

### తగ్గేదెలా అంటున్న అంబటి

మాజీ మంత్రి అంబటి రాంబాబు పశ్చాత్తాప పడ్డారని ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి అయితే అంబటి రాంబాబును అభినందించాల్సింది పోయి అరెస్టు చేస్తారా అని ప్రశ్నించారు. ఏదో ఆవేశంతో అన్న మాటలను ఆయన వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పారని.. అటువంటి వ్యక్తిని దండించడానికి మీకు చేతులు ఎలా వచ్చాయి అంటూ మాట్లాడారు. అంబటి జైలుకు వెళ్లిన తర్వాత ఆయన కుటుంబ సభ్యులు మీడియాతో మాట్లాడుతూ కూడా.. రాజకీయ అనుభవం ఉన్న నేను ఎవరో రచ్చగొడితే.. హుందాగా ప్రవర్తించాల్సిన నేను ఆవేశంతో నోరు జారాను. ముఖ్యమంత్రిని ఉద్దేశించి అలా మాట్లాడడం తప్పి అని అన్నారని చెప్పుకొచ్చారు.. దీంతో అంబటి రాంబాబు లో బ్రహ్మాండమైన మార్పు వచ్చిందని.. ఆయన పశ్చాత్తాప పడుతున్నారని అంతా భావించారు. కానీ నిన్న మళ్ళీ రిమాండ్ కు తరలించే క్రమంలో అంబటి రాంబాబు హావభావాలు చూస్తే ఒక నిర్ణయానికి రావచ్చు. ఆయన పశ్చాత్తాప పడే రకం కాదని కూడా తేలిపోయింది.అంబటి రాంబాబు అయినా.. ఇంకొకరు అయినా వైసీపీలో ఒక స్క్రిప్ట్ ప్రకారమే మాట్లాడతారు. తాడేపల్లి నుంచి వచ్చిన ఆదేశాలను అనుసరించి కామెంట్స్ చేస్తారు. అక్కడ ప్రాయశ్చిత్తం, పశ్చాత్తాపం వ్యక్తం చేసే వారికి చోటు ఉండదు. అలా ఆశించలేము కూడా. అటువంటిది అంబటి రాంబాబు పశ్చాత్తాప పడ్డారు అంటే ఏమనుకోవాలి. నిన్ననే గుంటూరు సివిల్ జడ్జ్ కోర్టుకి వ్యానులో తీసుకు వచ్చినప్పుడు అక్కడ తనకోసం ఎదురుచూస్తున్న అనుచరులు, మీడియా ప్రతినిధులను చూసి గడ్డం కింద నుంచి చెయ్యి తిప్పుతూ.. పుష్ప సినిమాలో అల్లు అర్జున్ మాదిరిగా తగ్గేదేలే అని సైగ చేశారు. అది చూసి ఆయన అనుచరులు కూడా ఉత్సాహంగా రప్పా రప్పా అంటూ నినాదాలు చేశారు. పార్టీ డిఎన్ఏ లోనే అది నిండిపోయింది. అటువంటప్పుడు అంబటి రాంబాబు పశ్చాత్తాప పడతారని.. పడ్డారని అనుకుంటే అంతకంటే పొరపాటు ఉండదు అని అర్థమైంది. అరెస్టుకు ముందే అంబటి రాంబాబు చాలా రకాల వ్యాఖ్యలు చేశారు. సీఎం చంద్రబాబు పై కామెంట్స్ చేసే క్రమంలో ఆయన మీడియాతో మాట్లాడారు. నన్ను అరెస్టు చేసుకుంటారా చేసుకోండి. ఇక్కడే ఉన్నా. అరెస్టు చేస్తే బెయిల్ కూడా అడగను. ఎంత కాలమైనా జైల్లో ఉంటానని కూడా చెప్పేశారు. కానీ ఇప్పుడు ఆయన అనుకున్న మాదిరిగానే జైలు మీద జైలుకు తిరుగుతూనే ఉన్నారు. బెయిల్ కోసం ప్రయత్నిస్తూనే ఉన్నారు. ఆయన ముఖంలో పశ్చాత్తాపం కాదు కదా.. విపరీతమైన కోపం కనిపిస్తోంది.

# క్వింటాల్ మిరప రూ.87,786..

**అనంతపురం, ఫిబ్రవరి 14, పెన్ పవర్:**
అనంతపురం జిల్లాలో ఓ మిరప రైతు పంట పండింది. వద్రవన్నూరుకు చెందిన తిప్పేస్వామి అనే మిరప రైతు డబ్బీ డ్రై మిరపను పండించారు. ఈ మిరప పంటను కర్ణాటకలోని బ్యాడిగి మార్కెట్ తరలించగా.. మార్కెట్లో గురువారం రికార్డు స్థాయి ధర పలికింది. క్వింటాల్ మిర్చి ఏకంగా రూ.87,786 పలికింది. దీంతో రైతును మార్కెట్ అధికారులు, వ్యాపారులు, తోటి రైతులు సన్మానించారు. పూలమాలలు వేసి, స్వీట్లు తినిపించారు.జిల్లాకు చెందిన ఓ మిరప రైతు పంట పండింది. రాయదుర్గం మండలంలోని వద్రవన్నూరుకు చెందిన తిప్పేస్వామి అనే రైతు పండించిన మిరపకు రికార్డు ధర లభించింది. తిప్పేస్వామి పండించిన డబ్బీ డ్రై మిరప.. రికార్డు స్థాయిలో క్వింటాల్ ధర రూ.87,786 పలికింది. కర్ణాటకలోని హావేరి జిల్లాలో ఉన్న బ్యాడిగి వ్యవసాయ మార్కెట్‌లో తిప్పేస్వామి పండించిన డబ్బీ డ్రై మిరపకాయలు .. ఈ రికార్డు ధర పలికాయి. దీంతో తోటి రైతులు, మార్కెట్ అధికారులు, వ్యాపారులు తిప్పేస్వామికి సన్మానం చేశారు. నాణ్యమైన మిరప పండించారంటూ పూలమాలలు వేసి, స్వీట్లు తినిపించారు. వద్రవన్నూరు రైతులు సుమారు 2 టన్నుల మిరపను బ్యాడిగి మార్కెట్‌కు తరలించారు. మంచి ధర పలకటంతో మిరప రైతులు సంబరాలు చేసుకున్నారు.మరోవైపు గత రెండేళ్లుగా మిరప రేట్లు చతికిలపడ్డాయి. ఇటీవల మళ్లీ క్రమంగా పెరుగుతున్నాయి. దీంతో మిరప రైతులు సంతోషంలో ఉన్నారు. మిరపలో రకాన్ని అనుసరించి రెండేళ్లతో పోలిస్తే ఈ సారి నాణ్యత ప్రకారం ఒక్కో రకం మిరప రూ.7000 నుంచి రూ.8000 వరకూ పెరిగింది. దీంతో రైతులు ఆశగా ఉన్నారు. మిర్చి ధరలు నేలచూపులు చూడటంతో రెండు ఏళ్లుగా రైతులు నష్టపోయారు. దీంతో ఈసారి మిరప సాగుకు చాలా మంది



రైతులు ఆసక్తి చూపించలేదు. దీంతో ఉత్పత్తి తగ్గింది. దీనికి తోడు మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలతో పాటు పొరుగు దేశాలైన పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లలోనూ ప్రకృతి వైపరీత్యాలు సంభవించాయి. దీంతో మిరప పంట దిగుబడి మరింత తగ్గింది. దీంతో ఈసారి మిరపకు డిమాండ్ పెరుగుతుందని వ్యాపార వర్గాలు చెప్తున్నాయి.

### డబ్బీ డ్రై మిరపకాయలకు ఎందుకింత డిమాండ్..

మరోవైపు డబ్బీ డ్రై మిరపకాయలకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది. వీటిని కర్ణాటకలోని బ్యాతగిరి ప్రాంతంలో ఎక్కువగా పండిస్తారు. నాణ్యమైన, మంచి రంగును కలిగి ఉంటాయి. తక్కువ కారం, ఎక్కువ సువాసన ఉండటంతో డబ్బీ డ్రై మిరపకాయలకు డిమాండ్ ఎక్కువ. డబ్బీ డ్రై మిరపకాయల పొడిని సాంబార్, పచ్చళ్ల తయారీలో ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. వీటిలో కూడా ఏ, ఏప్లస్ గ్రేడ్ అనే రెండు రకాలు ఉంటాయి. సాంబార్, మసాలా పొడులు, చట్నీలలో ఎక్కువగా ఈ మిరపకాయల పొడిని ఉపయోగిస్తుంటారు. సాధారణ మిరపకాయలతో పోలిస్తే ముదురు ఎరుపు రంగంలో కాస్త లావుగా ఉండటంతో పాటుగా డబ్బా ఆకారంలో ఉండటంతో వీటికి ఆ పేరు వచ్చింది.

# టీ20 వరల్డ్ కప్‌లో అరుదైన రికార్డు... ఫిఫ్టీ బాదిన పెద్ద వయస్కుడిగా కలీమ్

**టీ20 ప్రపంచకప్‌లో సరికొత్త చరిత్ర సృష్టించిన ఆమిర్ కలీమ్**

**44 ఏళ్ల వయసులో హాఫ్ సెంచరీ చేసిన అత్యంత పెద్ద వయస్కుడిగా రికార్డు**

**ఐర్లాండ్‌పై 28 బంతుల్లో 50 పరుగులు చేసిన ఒమన్ ఆల్ రౌండర్**

**ఆమిర్ రికార్డు ఇన్నింగ్స్ ఆడినా మ్యాచ్‌లో ఓడిపోయిన ఒమన్**



**హైదరాబాద్ పెన్ పవర్:** ఒమన్ ఆల్ రౌండర్ ఆమిర్ కలీమ్ టీ20 ప్రపంచకప్ చరిత్రలో తన పేరును లిఖించుకున్నాడు. టీ20 ప్రపంచకప్‌లో హాఫ్ సెంచరీ చేసిన అత్యంత పెద్ద వయస్కుడిగా శనివారం రికార్డు సృష్టించాడు. ఐర్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈ ఘనత సాధించాడు. ఆమిర్ కలీమ్ వయసు 44 ఏళ్ల 86 రోజులు. సింహాలీస్ స్పోర్ట్స్ క్లబ్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో, ఐర్లాండ్ నిర్దేశించిన 236 పరుగుల భారీ లక్ష్యఛేదనలో ఒమన్ తరఫున ఆమిర్ ఇన్నింగ్స్ ప్రారంభించాడు. కేవలం 28 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్ల సహాయంతో 50 పరుగులు పూర్తి చేశాడు. ఓ వైపు వికెట్లు పడుతున్నా, హమ్మద్ మిర్జాతో కలిసి 73 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. అయితే, బారీ మెక్‌కార్తీ వేసిన పదునైన బౌన్సర్‌కు ఔటయ్యాడు. ఈ హాఫ్ సెంచరీతో, తన సహచర ఆటగాడు మహ్మద్ నదీమ్ నెలకొల్పిన రికార్డును ఆమిర్ అధిగమించాడు. ఇదే టోర్నమెంట్‌లో శ్రీలంకపై నదీమ్ 43 ఏళ్ల 161 రోజుల వయసులో హాఫ్ సెంచరీ చేసి ఈ రికార్డును నెలకొల్పాడు. ఈ జాబితాలో శ్రీలంక దిగ్గజం సనత్ జయసూర్య (39 ఏళ్ల 345 రోజులు) మూడో స్థానంలో ఉన్నాడు.

ఆమిర్ రికార్డు ఇన్నింగ్స్ ఆడినప్పటికీ, ఒమన్ జట్టును గెలిపించలేకపోయాడు. అతను ఔటైన తర్వాత ఒమన్ ఇన్నింగ్స్ కుప్పకూలింది. 18 ఓవర్లలో 139 పరుగులకే ఆలౌట్ కావడంతో ఐర్లాండ్ 96 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఇటీవలే టీ20 ప్రపంచకప్‌లో పాల్గొన్న అత్యంత పెద్ద వయస్కుడిగా కూడా ఆమిర్ రికార్డు సృష్టించిన విషయం తెలిసిందే.

# దీదీబాదుడుకు బ్రేక్.. టెన్త్ క్లాస్ ఎగ్జామ్స్‌శ్రీ రాయనున్న వైభవ్ సూర్యవంశీ !



**హైదరాబాద్ పెన్ పవర్:** అతను బ్యాట్ పడితే సిక్సరే. స్పిన్ బౌలింగ్ అయినా.. పేస్ బౌలింగ్ అయినా.. ఈ చిచ్చరపిడుగుకు తెలిసిందల్లా అటాకింగ్ బ్యాటింగ్ ఒక్కటే. బ్యాట్ పడితే బాదుడే. ఫాస్టెస్ట్ సెంచరీల స్పెషలిస్ట్. ప్రత్యర్థి జట్టు బౌలర్లకు పట్టపగలే చుక్కలు చూపిస్తున్న యువ తేజం వైభవ్ సూర్యవంశీ పదో తరగతి పరీక్షలు రాయడానికి ప్రిపేర్ అవుతున్నాడు.

బ్యాట్‌ఎకు రెస్ట్ ఇచ్చి పుస్తకాలను ముందేసుకుని కుస్తీ పడుతున్నాడు. ఫిబ్రవరి 17వ తేదీ నుంచి బీహార్‌శ్రీలో టెన్త్ క్లాస్ ఎగ్జామ్స్ జరగబోతున్నాయి. బీహార్‌శ్రీలోని సమస్తిపూర్ పోడార్ ఇంటర్నేషనల్ స్కూశ్రీలో వైభవ్ సూర్యవంశీ టెన్త్ క్లాస్ ఎగ్జామ్స్ రాయబోతున్నాడు. క్రికెట్ ప్రపంచానికి కొన్నాళ్లు దూరంగా.. పెన్నూపుస్తకాలకు దగ్గరగా సూర్యవంశీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నాడు. అకడమిక్ పిచ్‌శ్రీలో సిక్సులు, ఫోర్లు కొట్టాల్సిన టైమొచ్చింది. క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ తమ పాఠశాలలో 10వ తరగతి బోర్డు పరీక్షలకు హాజరు కానున్నాడని పోడార్ ఇంటర్నేషనల్ స్కూ ప్రిన్సిపాల్ తెలిపారు. అతనికి ఇప్పటికే అడ్మిట్ కార్డు అందిందని, ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరూ అతనిని చూసేందుకు ఉత్సాహంగా ఉన్నారని చెప్పారు. అయితే, అతను ఇప్పటికీ విద్యార్థేనని.. పరీక్షకు హాజరు కానున్నందున.. ఆ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని తాము ఏర్పాట్లు చేశామని స్కూల్ ప్రిన్సిపాల్ చెప్పారు. ఇది క్రికెట్ పిచ్ కాదు, అకడమిక్ పిచ్ అని గుర్తుచేశారు. విద్యార్థులు పరీక్షలు రాసే సమయంలో అందరినీ సమానంగా చూస్తామని.. అన్ని సౌకర్యాలు అందరికీ ఒకేలా ఉంటాయని ప్రిన్సిపాల్ నీల్ తెలిపారు.

# ఇలా చేస్తే పక్కా భారత్ ఓడిపోతుంది.. పాక్ జట్టుకి షాహిద్ అఫ్రిది కీలక సూచనలు





**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 ప్రపంచకప్ 2026లో కోలంబోలో రేపు ( ఫిబ్రవరి 15న) జరగనున్న భారత్ పాకిస్థాన్ హై-వోల్టేజ్ మ్యాచ్‌కు ముందు పాక్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది కీలక సూచనలు చేశారు. ఈ మ్యాచ్‌లో విజయం సాధించాలంటే పెద్ద షాట్లు లేదా షాకింగ్ ప్లేయర్ అవసరం లేదు, కేవలం బేసిక్స్‌ను సరిగ్గా పాటిస్తే సరిపోతుందని అన్నారు. పాకిస్థాన్ జట్టులో మంచి డెప్త్ ఉంది.. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ ఈ మూడు విభాగాల్లో తక్కువ తప్పులు చేయడమే మన జట్టు విజయానికి ముఖ్యం అని స్పష్టం చేశారు. తప్పులు అందరూ చేస్తారు.. కానీ తక్కువ తప్పులు చేసే జట్టు మాత్రమే గెలుస్తుంది అని పాకిస్థాన్ మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిది తెలిపారు. బ్యాటింగ్ విషయానికి వస్తే, మొదటి వికెట్లు పడినా భయపడాల్సిన అవసరం లేదు.. మిడిల్ ఆర్డర్ లో మంచి బ్యాటర్లు ఉండటంతో జట్టు తిరిగి నిలబడే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. ఇన్నింగ్స్ ఆరంభంలో జాగ్రత్తగా ఆడి స్కోర్ బోర్డును ముందుకు తీసుకెళ్లాలి.. చివరి ఓవర్లలో పవర్ హిట్టింగ్ తో పరుగుల వేగం పెంచాలని అఫ్రిది సూచించారు. ప్రత్యేకంగా పాకిస్థాన్ జట్టు ఓపెనర్లకు షాహిద్ అఫ్రిది ఓ సలహా ఇచ్చారు. రన్ రేట్ పెంచే ప్రయత్నం చేయాలి కానీ తొందరపడి వికెట్లు కోల్పోవద్దని హెచ్చరించాడు. జట్టు సమతుల్యంగా ఆడితే మంచి ఆరంభం దక్కుతుందని పేర్కొన్నాడు. మొత్తానికి, షాహిద్ అఫ్రిది చెప్పిన ప్రకారం, భారీ షాట్ల కంటే కూడా బేసిక్ అంశాల్లో పటిష్టంగా ఉండటం వలన ఇలాంటి కీలక మ్యాచ్‌లో పాకిస్థాన్ విజయం సాధించడానికి ఈజీ అవుతుందని క్రికెట్ విశ్లేషకులు తెలియజేస్తున్నారు.

# హీట్ పెంచిన సంయుక్త.. అందాలతో అదరహో అనిపిస్తూ!



ఈ చిత్రాలలో దిశా పటాని చాలా స్టైలిష్‌గా ఉంది



మడోన్నా సెబాస్టియన్ యొక్క పూల సెరినిటీ: ఎ డ్రీమీ ఎస్కేప్



ఇటీవల కాలంలో హీరోయిన్స్ ఒకరి తర్వాత ఒకరు సోషల్ మీడియాలో గ్లామర్ వలకబోస్తూ తమ పాపులారిటీ సంపాదించుకుంటున్నారు. అందులో భాగంగానే తన అందంతో, అమాయకత్వంతో ఒకప్పుడు కట్టు బొట్టుతో సాంప్రదాయంగా కనిపించిన హీరోయిన్స్.. ఇప్పుడు ఏకంగా గ్లామర్డోస్ పెంచేసి హీట్ పుట్టిస్తూ అందాలతో అదరహో అనిపిస్తుంది .ఆమె ఎవరో కాదు అందాల తార సంయుక్త మీనన్. పవన్ కళ్యాణ్, రానా కాంబినేషన్లో వచ్చిన భీమ్లా నాయక్ సినిమాతో రానా సరసన హీరోయిన్గా తెలుగు తెరకు పరిచయమైంది. మొదటి సినిమాతో అందరి దృష్టిని ఆకట్టుకున్న ఈమె.. ఆ తర్వాత బింబిసారా సినిమాలో పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించి మెప్పించింది. ఇక ఈ మధ్యకాలంలో వరుస పెట్టి అవకాశాలు అందుకుంటూ ప్రేక్షకులను అలరిస్తున్న సంయుక్త మీనన్.. తాజాగా గ్లామర్ డోస్ పెంచేసి సోషల్ మీడియా ద్వారా కొన్ని ఫోటోలను పంచుకుంది. స్లీవ్ లెస్.. ఫ్రంట్ డీప్ వీక్ కలిగిన బ్లాక్ అనార్కలి డ్రెస్ ధరించిన ఈమె అందులో సైడ్ కట్ అందాలతో అభిమానులను ఉక్కిరిబిక్కిరి చేసింది. ఎప్పుడు చీరకట్టులో కనిపించే సంయుక్త మీనన్ ఇలా హీట్ పెంచుతోంది ఏంటి అంటూ అభిమానులు కూడా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి అయితే సంయుక్త మీనం షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. ఇది చూసిన అభిమానులు.. నన్ను పెళ్లి చేసుకుంటావా అని ఒక అభిమాని అడిగితే.. ఇంకొకరు నీ అందానికి ఎంతటి వారైనా ఫిదా అవ్వాల్సిందే అంటూ కామెంట్ చేస్తున్నారు. మొత్తానికైతే ఇలా ఈమె అందాలపై అభిమానులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తూ ఉండడం గమనార్హం. సంయుక్త మీనన్ చివరిగా తెలుగులో శర్వానంద్ తో కలిసి నారి నారి నడుమ మురారి సినిమాలో హీరోయిన్ గా నటించింది. ఇందులో సాక్షి వైద్య మరో హీరోయిన్గా నటించిన విషయం తెలిసిందే. సంక్రాంతి సందర్భంగా విడుదలైన ఈ సినిమా సరైన థియేటర్లు దొరకక కలెక్షన్లు సొంతం చేసుకోలేదు కానీ కంటెంట్ పరంగా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ఇటు అమెజాన్ ప్రైమ్ వేదికగా ఓటీటీ స్ట్రీమింగ్ కి కూడా వచ్చేసింది. ఇక్కడ ఆడియన్స్ను అలరిస్తున్నట్లు సమాచారం.సంయుక్త తదుపరి చిత్రాల విషయానికి వస్తే.. ఈ ఏడాది సంక్రాంతికి మంచి విజయాన్ని తన ఖాతాలో వేసుకున్న ఈ ముద్దుగుమ్మ.. నిఖిల్ సిద్ధార్థ హీరోగా నటిస్తున్న స్వయంభూ సినిమాలో హీరోయిన్గా నటిస్తోంది. ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. హిస్టారికల్ జానర్ లో వస్తున్న ఈ సినిమాపై అంచనాలు భారీగానే నెలకొన్నాయి. మరొకవైపు విజయ్ సేతుపతి, పూరీ జగన్నాథ్ కాంబినేషన్లో వస్తున్న సినిమాలో కూడా ఈమె హీరోయిన్గా అవకాశాన్ని అందుకుంది. అంతేకాదు ది బ్లాక్ గోల్డ్ అనే ఉమెన్ సెంట్రిక్ యాక్షన్ మూవీలో కూడా సంయుక్త నటిస్తోంది. ఒకవైపు వరుస చిత్రాలతో బిజీగా ఉంటూనే మరొకవైపు ఆడియన్స్ ను అలరించడానికి ఇలా సోషల్ మీడియా వేదికగా అందాలు ఆరబోస్తూ ఫాలోవర్స్ ను పెంచుకుంటుంది సంయుక్త.

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publications D.No: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Prakasam, Andhra Pradesh - 523001 And Published At published at D.No:10-11G-60/1, Flat No.4, Keelapatla Road Cross, Bangalore ByPass Road,Gangavaram MDL,Palamaneru Chittoor Dist, Editor Gantyada Apparao. PRGI Registration No. " APTEL/25/A4274 " e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965